Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com

సంపుటి :2 | సంచిక: 26 | హైదరాబాద్ | 17 గురువారం, అక్టోబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-

## జైల్లో నన్నుచంపేందుకు బీజేపీ కుట్ర..

● పదేళ్లుగా ఢిల్లీ అభివృద్ధి పనులను బీజేపీ నిలిపివేసింది ● కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ,అక్టోబర్16(తెలంగాణ వీణ):



తీహార్ జైల్లో తనను చంపేందుకు బీజేపీ కుట్ర చేసిందని మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజ్రీవాల్ ఆరోపణలు చేశారు. పార్టీ ప్రజా ప్రచార కార్యక్రమంలో భాగంగా జరిగిన ర్యాలీలో కేజ్రీవాల్ ప్రసంగించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తీహార్ జైల్లో ఉన్నప్పుడు తనకు ఇన్సులిన్ ఇచ్చేందుకు నిరాకరించారని.. సకాలంలో ఇంజెక్షన్ తీసుకోకపోతే చనిపోయే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేరకు తీహార్ జైల్లో చంపేందుకు బీజేపీ కుట్ర చేసిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వస్తే.. ఉచిత విద్యుత్ పథకం ఎత్తేస్తారన్నారు. పదేళ్లుగా ఢిల్లీ అభివృద్ధి పనులను బీజేపీ నిలిపివేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు.ఇక తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, ఢిల్లీలో ప్రజల కోసం పనిచేస్తున్నందున తనను జైలుకు పంపారని తెలిపారు. తాను బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత పగిలిన రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీలు శుభ్రం చేయడం, నీటి సరఫరా నిరాంతరాయంగా ఆప్ ప్రభుత్వం కొనసాగిస్తుందని చెప్పారు. ఇక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడానికి గల కారణాలను వివరిస్తూ ఢిల్లీ ఓటర్లకు కేజ్రీవాల్ లేఖ రాశారు. ఈ లేఖను ఆప్ కార్యకర్తలు అక్టోబర్ 29 వరకు 70 నియోజకవర్గాల్లోని ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తారు. వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆప్ ప్రభుత్వం స్పీడ్ పెంచింది. మరోసారి అధికారం కోసం ప్రణాళికలు రచిచూస్తోంది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేసి తీహార్ జైల్లో పెట్టారు. ఆరు నెలల తర్వాత సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడంతో ఇంటికి వచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో అతిషిని ముఖ్యమంత్రిని చేశారు.

## లెబనాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి భీకరదాడులు

అర్ధరాత్రి ఇజ్రాయెల్ వైమానిక దాడులు

మేయర్ సహా 15 మంది మృతి



లెబనాన్,అక్టోబర్16(తెలంగాణ వీణ):

లెబనాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి భీకరదాడులు కొనసాగించింది. దక్షిణ లెబనాన్‌లోని నబాటీహ్‌లోని మునిసిపాలిటీ భవనాలపై మంగళవారం అర్ధరాత్రి ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో మేయర్ అహ్మద్ కహిల్ మరణించినట్లుగా నబాతియే ప్రావిన్స్ గవర్నర్ హువైదా టర్క్ ప్రకటించారు. మేయర్‌తో సహా 15మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా అధికారిక వర్గాలు వెల్లడించాయి. దాడిలో కూలిన భవనాల శిథిలాల నుంచి 15 మృతదేహాలను వెలికి తీశామని.. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని లెబనాన్ సివిల్ డిఫెన్స్ పేర్కొంది.ఆదివారం దక్షిణ లెబనాన్‌లోని ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాలపై ఇజ్రాయెల్ సైన్యం చేసిన దాడుల్లో 15 మంది ఐరాస సైనికులు గాయపడ్డారు. హిజ్బుల్లాకు పట్టున్న ప్రాంతాల నుంచి తక్షణమే ఐరాస దళాలు వైదొలగాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు డిమాండ్ చేశారు. దక్షిణ లెబనాన్‌పై భూతల దాడులు మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 250 మందికి పైగా హెజ్బుల్లా ఫైటర్లు మరణించినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది.

## బిఆర్ఎస్ పథకాలను రద్దు చేయడమే కాంగ్రెస్ ఘనత

సిఎం రేవంత్‌పై మాజీమంత్రి హరీష్ రావు వ్యంగ్యాస్త్రాలు



హైదరాబాద్,అక్టోబర్16(తెలంగాణ వీణ):

బీఆర్ఎస్ హయాంలో తీసుకు వచ్చిన పథకాలను బంద్ చేయడమే కాంగ్రెస్ పార్టీ తెచ్చిన మార్పు అని వ్యంగ్యంగా మాజీమంత్రి హరీష్ రావు అన్నారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి మండిపడ్డారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు ఇష్టాగోష్టిగా విలేకర్లతో మాట్లాడుతూ.. గతంలో దసరా, బతుకమ్మ పండగల వేళ.. ఒక చీర కాదు.. రెండు చీరలు ఇస్తామన్నాని పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పండగ వేళ.. అక్కచెల్లెమ్మలను నిరుత్సాహపరిచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు బంధు కింద రూ. 15 వేలు ఇస్తామని ప్రకటించి.. అవి ఇవ్వకుండా గుండు సున్నా చుట్టాడని విమర్శించారు. కేసీఆర్ కిట్ కంటే మంచి కిట్ ఇస్తామని చెప్పి.. పేద గర్భిణీలను సైతం మోసం చేశాడని చెప్పారు. ముదిరాజ్, గంగాపుత్రులంటే సీఎం రేవంత్ రెడ్డికి చిన్నచూపు అని ఆయన ఆరోపించారు. ఆగస్ట్‌లో పోయాల్సిన చేప పిల్లలను అక్టోబర్ వచ్చిన పోయలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాము రూ. 100 కోట్లు ఖర్చు చేస్తే.. ఈ రేవంత్ సర్కార్ చేప పిల్లల కోసం బడ్జెట్‌లో పెట్టింది.. కేవలం రూ .16 కోట్లు మాత్రమేనని మాజీ మంత్రి హరీశ్ రావు గుర్తు చేశారు. వర్షా కాలంలో చెరువులు నిండుకుండలా ఉన్నాయని పేర్కొన్నారు.

## వాయుగుండంతో తెలంగాణకుఅలర్ట్

నాలుగు రోజుల పాటు వర్షాలు

హైదరాబాద్,అక్టోబర్16(తెలంగాణ వీణ):

బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయు గుండం కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ, హైదరాబాద్ జిల్లాల్లో వర్షం పడే ఛాన్స్ ఉందని తెలిపింది. వాతావరణ కేంద్ర అంచనాలతో ప్రభుత్వం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతాలను ప్రజలను అలర్ట్ చేసింది. భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను అప్రమత్తం చేసింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఆంధ్రప్రదేశ్ లోనూ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. దక్షిణకోస్తా, రాయల సీమలో కొన్ని ప్రాంతాలకు భారీ నుండి అతిభారీ వర్షసూచన ఉన్నట్లు తెలిపింది. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో ఆకస్మిక వరదలు (ఎ÷-లాష్ ఫ్లడ్) సంభవించే అవకాశం ఉందని పేర్కొంది. భారీ వర్షాలు కురిసే అశకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పెన్నా నది పరీవాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అలర్ట్ చేసింది. సహాయక చర్యల కోసం జిల్లాల్లో 5 ఎస్డీఆర్ఎఫ్, 2 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ప్రభుత్వం రంగంలోకి దింపింది.



## కాశ్మీర్‌లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

02

● సిఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణం ● కేబినేట్‌లోకి ఐదుగురు మంత్రులకు చోటు ● ఓ మహిళా మంత్రికి అవకాశం ఇచ్చిన సిఎం ● ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలని డిజిపికి సిఎం ఆదేశాలు ● సిఎం పదవి ముళ్ల కిరీటం లాంటిదన్న ఫరూక్ అబ్దుల్లా

## టెక్నాలజీ రంగంలో పెట్టుబడుల లక్ష్యం

స్టెరిలైట్ కంపెనీతో టీ ఫైబర్ ఎంవోయు

2 లో

వందలాది మంది యువతకు శిక్షణకు అవకాశం

మొబైల్ కాంగ్రెస్‌కు హాజరైన మంత్రి శ్రీధర్ బాబు



# హర్యానా సిఎంగా మరోమారు నాయబ్ సింగ్ సైనీ

ఆ వెంటనే కేంద్ర పరిశీలకునిగా వెళ్లిన అమిత్‌షా, నయబ్ సింగ్ సైనీ రాజ్‌భవన్‌కు చేరుకుని గవర్నర్ బండారు దత్తాత్రేయను కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. సైనీ ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు సావిత్రి జిందాల్, దేవేంద్ర కద్యాన్, రాజేష్ దూన్‌లు కూడా గవర్నర్‌ను కలిసిన బీజేపీ ప్రతినిధి బృందంలో ఉన్నారు. దీనికి ముందు, పంచకులలో జరిగిన సమావేశంలో బీజేపీ శాసనసభా పక్ష నేతగా నయబ్ సింగ్ సైనీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హర్యానా మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టార్, రాష్ట్ర మాజీ మంత్రి అనిల్ విజ్‌లు సీఎం అభ్యర్థిగా సైనీ పేరును ప్రతిపాదించగా, సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించారు. దీంతో హర్యానా ముఖ్యమంత్రిగా రెండోసారి సైనీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాగా, హర్యానా ముఖ్యమంత్రిగా సైనీ గురువారంనాడు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ బీజేపీ ఘనవిజయం సాధించింది. 90 అసెంబ్లీ స్థానాల్లో 48 సీట్లు గెలుచుకుని మెజారిటీ మార్క్ (46)ను సునాయాసంగా దాటేసింది. కాంగ్రెస్ పార్టీ 37 సీట్లకే పరిమితమైంది.

మొదటి పేజీ తరువాయి

# బిఆర్ఎస్ పథకాలను రద్దు చేయడమే కాంగ్రెస్ ఘనత

అయినప్పటికీ చేప పిల్లల సగమే పోయాలంటున్నారని రేవంత్ రెడ్డి సర్కార్ వైఖరిని ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన మార్పు అని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ÷శివంత్ రెడ్డి సర్కార్ కొలువు తీరి 10 మాసాలు దాటింది. అయితే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలులో ఈ సర్కార్ తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తుందని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు ఆరోపిస్తున్నారు. అలాగే తెలంగాణలో చెరువులు, నాలలపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుంది. అందులోభాగంగా హైడ్రాను ఏర్పాటు చేసింది. అయితే ఈ హైడ్రా కారణంగా మధ్యతరగతి, నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటూ రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ నేతల నిప్పులు చెరుగుతున్నారు. అలాగే సంక్షేమ పథకాల అమలుపై సైతం ఈ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ నేతలు.. అధికార కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరుగుతున్నారు.

# సినీనటి జయప్రదకు ఊరట

అయితే, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న ప్పటికీ.. అనుమతి లేకుండా నూర్‌పుర్‌లో బహిరంగ సభ నిర్వహించి రోడ్డును ప్రారంభించారన్న ఆరోపణలు ఆమె ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆమెపై స్వార్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును విచారించిన న్యాయస్థానం.. సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా ఆమెను నిర్దోషిగా తేల్చింది. ఈ విషయాన్ని జయప్రద తరఫు న్యాయవాది అరుణ్ ప్రకాశ్ సక్సేనా మీడియాకు వెల్లడించారు. తనను నిర్దోషిగా ప్రకటిస్తూ న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై జయప్రద హర్షం వ్యక్తం చేశారు. నన్ను రాంపుర్ రాకుండా అడ్డుకోవాలని కొందరు కుట్రలు పన్నుతున్నారు. కానీ ఇది నా రెండో ఇల్లు. మళ్లీ మళ్లీ ఇక్కడికి వస్తూనే ఉంటా అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచే పోటీ చేస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. యూపీలోని సంభాల్ జిల్లాలోని కుందార్కి అసెంబ్లీ స్థానం నుంచి ఉప ఎన్నికల్లో ఆమె పోటీ చేస్తారన్న ఊహాగానాలపై మీడియా ప్రశ్నించగా.. దీనిపై నిర్ణయం అగ్రనేతలదేనన్నారు.

మొదటి పేజీ తరువాయి

# కాశ్మీర్‌లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

**శ్రీనగర్,అక్టోబర్16(తెలంగాణ వీణ):**

జమ్మూ కశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆయనతో ప్రమాణం చేయించారు. బుధవారం ఉదయం 11.30 గంటలకు శ్రీనగర్‌లోని షెరి కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఒమర్ ప్రమాణస్వీకారం చేశారు. ఐదుగురిని తన క్యాబినెట్‌లోకి తీసుకున్నారు. వీరిలో నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి నలుగురు, ఒక స్వతంత్ర అభ్యర్థి ఉన్నారు. ఎన్‌సీతో కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ నూతన ప్రభుత్వంలో చేరడం లేదని, బయట నుంచి మద్దతిస్తామని తెలిపింది. శ్రీనగర్‌లోని షేర్-ఇ-కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు హాజరయ్యారు. వీరితో పాటు ఇండియా కూటమికి చెందిన ఇతర నేతలు వచ్చారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన తర్వాత ఏర్పాటైన తొలి ప్రభుత్వం ఇది. ఈ ప్రభుత్వానికి కాంగ్రెస్ వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది. ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేసిన కొద్ది సేపటికే పోలీసులకు తొలి ఆదేశాలిచ్చారు. వీఐపీల పర్యటన సమయంలో రోడ్లపై ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, లాఠీలు చూపించడం, దురుసుగా ప్రవర్తించడం చేయరాదని ఆదేశించారు. సీఎంగా తన రాకపోకల కోసం గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. జమ్మూకశ్మీర్ డీజీపీతో ఫోనులో మాట్లాడాను. వీఐపీల రాకపోకల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలకరాదని చెప్పాను. లాఠీలు ఝుళిపించడం, దురుసుగా ప్రవర్తించడం చేయవద్దని ఆదేశాలిచ్చాను. మన ప్రవర్తన పీపిల్స్-ఫ్రెండ్లీగా ఉండాలని నా మంత్రివర్గ సహచరులకు కూడా సూచించాను. ప్రజాసేవ కోసమే పదవుల్లో ఉన్నాం, వారికి అసౌకర్యం కలిగించడానికి కాదని చెప్పాను అని ఒమర్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రమాణం చేసిన మంత్రుల్లో ఒకే ఒక్క మహిళ ఉన్నారు. ఆమే సకీనా ఈటూ సకీనా.. దక్షిణ కశ్మీర్‌కు చెందిన కుల్గామ్ జిల్లాలోని డీహెజ్ పోరా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆమె పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి గుల్జార్ అహ్మద్ దర్‌పై 17,449 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రముఖ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన ఆమె నేషనల్ కాన్ఫరెన్స్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఆమె తండ్రి వలీ మొహమ్మద్ ఈటూ.. ఈ పార్టీలో కీలకంగా వ్యవహరించారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. ఆయన 1994లో హత్యకు గురయ్యారు. ఆ తర్వాత తండ్రి వారసత్వాన్ని అందుకొని ముందుకు సాగుతోన్న ఆమె సోదరుడిని 2001లో ఉగ్రవాదులు బలిగొన్నారు. అప్పుడు ఆమె వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు. తండ్రి, సోదరుడి మరణాలతో వెనకడుగు వేయని ఆమె రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. ఆమెపై కూడా 20 సార్లకు పైగా హత్యాయత్నాలు జరిగాయి. వాటన్నింటిని దాటుకొని.. జమ్మూకశ్మీర్ ప్రభుత్వంలో వివిధ హోదాల్లో పనిచేశారు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వర్తించారు. పర్యాటక శాఖ, విద్యాశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2008 నుంచి 2014 వరకు సామాజిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారు. 53 ఏళ్ల వయసులో తాజాగా కేబినెట్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. జమ్మూకశ్మీర్‌లో ప్రజాదరణ ఉన్న అతి కొద్దిమంది

మహిళా నేతల్లో ఈమె ఒకరు. సామాజిక సంక్షేమం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారు. జమ్మూలోని నౌషేరా నుంచి ఎన్నికైన సురిందర్ చౌధరీ డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. జమ్మూ ప్రాంతం ప్రజల గళాన్ని వినిపించేందుకు ఆయన్ను ఈ పదవికి ఎంపిక చేసినట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. ఈ ప్రభుత్వంలో తమకు ప్రాతినిధ్యం వహించేవారు లేరని జమ్మూ ప్రజలు బాధపడాల్సిన పనిలేదు. ఆ ప్రాంతం నుంచి ఉపముఖ్యమంత్రిని ఎంపిక చేశాను. దీంతో ఈ ప్రభుత్వం తమదని స్థానిక ప్రజలు భావిస్తారని సీఎం అన్నారు. అయితే.. ఈ కార్యక్రమం అనంతరం ఆయన తండ్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం బాధ్యత ముళ్ల కిరీటం లాంటిదని.. ప్రజల ఆశలను నెరవేర్చడంలో దేవుడు తన తనయుడికి అండగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రం ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. ఈ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతుందని నేను నమ్ముతున్నాను అని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. కొత్త ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రాష్ట్ర హోదా పునరుద్ధరణ అని ఒమర్ అబ్దుల్లా కుమారుడు జహీర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

# హైడ్రాకు మరిన్ని అధికారులు దఖిలు

## - జిహెచ్ఎంసి చట్టంలోని పలు అధికారాలు బదిలీ

### - అక్రమ నిర్మాణాలు, అనధికారిక కట్టడాలకు ఇక నోటీసులు - హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడ

**హైదరాబాద్,అక్టోబర్16(తెలంగాణ వీణ):**

మహా నగరంలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, అనధికారిక కట్టడాలకు సంబంధించి హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. అనధికారిక భవనాల కూల్చివేత అధికారం కూడా హైడ్రాకు లభించిందన్నారు. నగరంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు జీహెచ్ఎంసీ చట్టంలోని అధికారాలను బదిలీ చేస్తూ పురపాలకశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులపై స్పందించిన కమిషనర్ రంగనాథ్.. జీహెచ్ఎంసీ చట్ట సవరణతో హైడ్రాకు పూర్తి స్థాయి అధికారాలు వచ్చాయన్నారు. ఇకపై ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని స్పష్టం చేశారు. అలాగే కూల్చివేతలు, స్వాధీనం సహా తదితర అధికారాలన్నీ హైడ్రాకు లభించాయని రంగనాథ్ పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వల్ల హైడ్రా మరింత బలపడిందన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ చట్ట ప్రకారం, ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాలిటీలకు పురపాలక చట్టం ప్రకారం హైడ్రా నడుచుకుంటుందని తెలిపారు. తాజా ఉత్తర్వులతో రానున్న రోజుల్లో అక్రమ నిర్మాణాల పాలిట హైడ్రా మరింత దూకుడుగా వ్యవహరించ బోతున్నట్టు తెలుస్తోంది. అయితే, ఇటీవల కొన్ని నిర్మాణాల కూల్చివేతల విషయంలో కోర్టుల నుంచి యథాతథ స్థితి కొనసాగించాలన్న ఆదేశాలు ఉన్న నేపథ్యంలో కొంత ఆచితూచి వ్యవహరిస్తోంది. ప్రస్తుతం కోర్టులు స్టే ఇచ్చిన నిర్మాణాల జోలికి వెళ్లకుండా గతంలో కూల్చివేతల ఆదేశాలున్న వాటిపై హైడ్రా దృష్టి సారిస్తోంది.

మొదటి పేజీ తరువాయి

# టెక్నాలజీ రంగంలో పెట్టుబడుల లక్ష్యం

**న్యూఢిల్లీ,అక్టోబర్16(తెలంగాణ వీణ):**

స్టెరిలైట్ కంపెనీతో టీ ఫైబర్ ఎంవోయు కుదుర్చుకుందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. దీని వల్ల వందలాది మంది యువత శిక్షణ పొందబోతున్నారని తెలిపారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న వారు.. టెలికాం రంగంలో ఉపాధి లభిస్తుందని చెప్పారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఆసియాలోనే బిగ్గెస్ట్ టెక్ ఇవెంట్ ఇండియా మొబైల్ కాంగ్రెస్ -2024 సదస్సును మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సదస్సుకు 10 మంది ప్రతినిధుల బృందంతో తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. అలాగే ఈ సదస్సుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్యాపిటల్ పార్ట్‌నర్‌గా తెలంగాణ రాష్ట్రం వ్యవహరిస్తుంది. ఈ సదస్సుకు హాజరైన ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు బుధవారం మాట్లాడుతూ... టెక్నాలజీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. ఆ క్రమంలో అనేక టెలికాం సంస్థల ప్రతినిధులతో తాము సమావేశమై చర్చించామన్నారు. కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా.. ప్రత్యేకంగా టెలికామ్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీని రాష్ట్రాలు నిర్ణయం చేయవచ్చుంటూ తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టెలికాం మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ తెలియ జేయడం జరిగిందని చెప్పారు. మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా తీసుకొని.. విధానపర నిర్ణయం తీసుకొని పాలసీని ఇనిషియేట్ చేస్తామన్నారు. దీనివల్ల అనేక టెలికాం మ్యానుఫ్యాక్చరర్స్ తెలంగాణకు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అతి త్వరలో దీనిని తీసుకొచ్చే కార్యక్రమం తీసుకుంటామన్నారు. ఐటీ శాఖల మంత్రి జ్యోతిరాధిత్య సింధియా, పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఐటీ మినిస్టర్ల కాన్ఫరెన్స్‌లో తాము పాల్గొన్నట్లు తెలిపారు. ప్రభుత్వం తరఫున టీ÷బైర్, ఆప్టికల్ ÷బైర్ నెట్‌వర్క్‌కు సంబంధించి గ్రామంలోని ప్రతి ఇంటికి నెట్‌వర్క్ సదుపాయం కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని ఈ సందర్భంగా వారికి వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. 2014 అనంతరం భారత నెట్ అని ఫేస్ టు ఫేస్ వన్ అని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని వివరించారు. రూ. 3 వేల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయింపు చేసుకొని అండర్ గ్రౌండ్‌లో ÷బైర్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒడర్ గ్రౌండ్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయడం తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకత అని ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు వివరించారు. ఈ నెట్‌వర్క్ పూర్తి స్థాయిలో పూర్తి కావాలంటే నిధులు అవసరమన్నారు. ఆ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ఇబ్బందులను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళామని చెప్పారు. దాదాపు రూ. 1600 కోట్లకు పైగా నిధులు అవసరమని.. వాటిని తెలంగాణాకు కేటాయించాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. తంలో కేంద్ర ప్రభుత్వ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని తీసుకు వెళ్లారని గుర్తు చేశారు. అటవీ ప్రాంతాలకు సంబంధించి ÷బైర్ నెట్‌వర్క్ కోసం అటవీ శాఖా అనుమతులు రావాల్సి ఉందన్నారు. ఈ అనుమతుల అంశాన్ని కేంద్రం పరిష్కారం చేయాలని తాము కేంద్రాన్ని కోరామన్నారు. దీనిపై కేంద్రం సైతం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ సదస్సుకు 190 దేశాల ప్రతినిధులు, 3 వేల మంది పారిశ్రామికవేత్తలు, 400 మందికి పైగా ఎగ్జిబిటర్లు హాజరయ్యారు. అలాగే తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు దాదాపు 900 స్టార్టప్ కంపెనీలు 120 దేశాల నుంచి తరలి వచ్చాయి. ఈ సదస్సులో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామిగా వ్యవహరిస్తుంది.

# తిరుమలలో భారీ వర్షాలు

## విరిగిపడ్డ కొండచరియలు

**తిరుమల,అక్టోబర్16(తెలంగాణ వీణ):**

వర్షాల కారణంగా తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే ఘాట్‌రోడ్డులో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో స్వల్పంగా బండరాళ్లు రోడ్డుపై పడ్డాయి. జేసీబీల ద్వారా సిబ్బంది వాటిని తొలగిస్తున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా తితిదే ముందస్తు చర్యలు చేపట్టింది. శ్రీవారి పాదాలు, ఆకాశ గంగ, జాపాలి, పాపవినాశనానికి భక్తులను తితిదే అనుమతించడం లేదు. ఇప్పటికే తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దుచేశారు. వర్షాల కారణంగా భక్తుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. తిరుమల గిరుల్లో వర్షాలతో మాల్వాడిగుండం భారీగా ప్రవహిస్తోంది. కొండల నుంచి వస్తున్న నీటితో తిరుపతి కాలనీల్లోకి వరద వచ్చి చేరుతోంది. రాజీవ్‌గాంధీ కాలనీ, ఆటోనగర్, కొరమీనుగుంటలో వరద వస్తోంది. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లం వద్ద సీత కాల్వ కాజ్‌వేపై వరద ప్రవహిస్తోంది. వర్షాల కారణంగా జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్, జిల్లా స్థాయిలో కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటు చేశారు. గూడూరు సబ్‌కలెక్టరేట్‌లో ఎస్డీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచారు. గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లోని తీరప్రాంతాల్లో, వాకాడు, తడ, కోట, సూళ్లూరుపేట, చిల్లకూరులో వర్షం కురుస్తోంది.

# ఎపిలో 13 రహదారులకు 400 కోట్లు మంజూరు

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి

## ఎంపి లావు కృతజ్ఞతలు

**న్యూఢిల్లీ,అక్టోబర్16(తెలంగాణ వీణ):**

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు బుధవారం నాడు భేటీ అయ్యారు. సీఆర్ఐఎఫ్ పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 13 రాష్ట్ర రహదారుల అభివృద్ధికి రూ. 400 కోట్లు మంజూరు చేసినందుకు ధన్యావాదాలు తెలిపారు. చిలకలూరిపేట మున్సిపాలిటీ - జాతీయ రహదారికి ఇరువైపులా కుప్పగంజి వాగు నుండి వోగేరు వాగు వరకు సుమారు 8 కి.మీ అవుట్‌ఫాల్ డ్రైన్‌ల నిర్మాణం కోసం ప్రత్యేక గ్రాంటు విడుదల చేయాలని నితిన్ గడ్కరీని ఎంపీ లావు కృష్ణదేవరాయలు కోరారు. ఈ అభ్యర్థనకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రోడ్లు ఇవే.. దుర్గి నుండి వెల్దుర్తి రోడ్డు, పాలువాయి జంక్షన్ నుండి సత్రశాల రహదారి వయా పాశర్లపాడు, జెట్టిపాలెం రోడ్డు,- మాచర్ల కొండ, గొట్టిపాళ్ల మీదుగా సౌత్ రోడ్, కండ్లకుంట / గుడిపాటి చెరువు నుండి లోయపల్లి-లచ్చమ్మబావి తండా రోడ్డు వరకు రోడ్డు, అలాగే గుంటూరు జిల్లాలోని గుంటూరు-నల్లపాడు రైల్వే సెక్షన్‌లో 4-లేన్ శంకర్ విలాస్ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 98 కోట్లను మంజూరు చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కారికి కృతజ్ఞతలు తెలిపారు. కొండమోడు - పేరేచర్ల జాతీయ రహదారికి రూ. 881.61 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. 49.917 కిలోమీటర్లు దూరం ఉన్న ఈ జాతీయ రహదారి 4లైన్ల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని ఎంపీ లావు కృష్ణదేవరాయలు తెలిపారు. ఈ జాతీయ రహదారికి అనుబంధంగా సత్తెనపల్లి, మేదికొండూరుల వద్ద రెండు బైపాస్ రోడ్లు నిర్మించనున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు.

# హత్యకు గురైన రేణుకాస్వామికి పుత్ర సంతానం

## పండండి బిడ్డకు జన్మనిచ్చిన భార్య సహానా

## తన కొడుకు తిరిగి వచ్చాడని

## సంబుర పడ్డ తండ్రి కాశీనాథయ్య

**బెంగుళూర్,అక్టోబర్16(తెలంగాణ వీణ):**

కర్నాటకలో హత్యకు గురైన రేణుకా స్వామి భార్య పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. కన్నడ నటుడు దర్శన్, అతడి గ్యాంగ్ కలిసి రేణుకా స్వామి అనే వ్యక్తిని చిత్రహింసలకు గురి చేసి హత్య చేశారని పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రస్తుతం నటుడు దర్శన్, అతడి ఫ్రెండ్స్ ఈ కేసులో అరెస్ట్ అయ్యి జైలులో ఉన్నారు. ఇదిలా ఉండగా.. మృతుడు రేణుకా స్వామి తండ్రి అయ్యాడు. బుధవారం రేణుకా స్వామి భార్య సహానా పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. రేణుకా స్వామి హత్యకు గురైన సమయంలో సహానా ఐదు నెలల గర్భంతో ఉండగా.. తాజాగా బిడ్డకు జన్మనిచ్చింది. రేణుకా స్వామి తండ్రి కావడంతో అతడి తండ్రి కాశీనాథయ్య సంతోషం వ్యక్తం చేశాడు. మనువడిని చూసి కన్నీంటి పర్యంతమైన కాశీనాథయ్య.. తన కొడుకు మళ్లీ తిరిగొచ్చాడంటూ ఎమోషనల్ అయ్యారు. తన కోడలికి ఉచిత ప్రసవం చేసిన ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక, రేణుకా స్వామి హత్య కేసుపై మాట్లాడుతూ.. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో ఈ కేసును విచారించాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న కన్నడ సూపర్ స్టార్ దర్శన్, అతని భాగస్వామి పవిత్ర గౌడ బెయిల్ పిటిషన్‌లను రద్దు చేస్తూ కోర్టు ఇచ్చిన తీర్పును రేణుకా స్వామి కుటుంబ సభ్యులు స్వాగతించారు. కాగా, తన ప్రియురాలు పవిత్ర గౌడ్‌కు రేణుకా స్వామి సోషల్ మీడియాలో అసభ్యకర మేసేజ్‌లు పెట్టాడనే అనుమానంతో యాక్టర్ దర్శన్ అతడి ఫ్రెండ్స్ రేణుకా స్వామిని కిడ్నాప్ చేశారు. అనంతరం రేణుకా స్వామిని చిత్రహింసలకు గురి చేయడంతో అతడు మృతి చెందాడు. రేణాకా స్వామి హత్య కన్నడ సినీ, రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది

# సాగర్‌కు పెరిగిన వరద : నాలుగు గేట్లు ఎత్తివేత

**నల్గొండ,అక్టోబర్16(తెలంగాణ వీణ):**

ఎగువన కురుస్తున్న వర్షాలతో నాగార్జునసాగర్‌కు వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు ప్రాజెక్టు 4 క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి స్పిల్ వే ద్వారా 32,400 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 76,555 క్యూసెక్కులుగా ఉంది. ప్రస్తుత, పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులుగా నమోదైంది. సాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటి నిల్వ కూడా 312.0450 టీఎంసీలుగా ఉంది.

# తీరం వైపు దూసుకొస్తున్న తీవ్ర వాయుగుండం

## -దక్షిణ కోస్తా, రాయలసీమలో -భారీ నుంచి అతి భారీ వర్షాలు

**అమరావతి,అక్టోబర్16(తెలంగాణ వీణ):**

బంగాళాఖాతంలో వాయుగుండం తీవ్రంగా మారి తీరంవైపు దూసుకొస్తోంది. ఇది నెల్లూరు-పుదుచ్చేరి మధ్య గురువారం తీరం దాటే అవకాశం ఉంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం 15 కి.మీ వేగంతో దూసుకొస్తోంది. దీని ప్రభావంతో ఇప్పటికే దక్షిణకోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైకి 280 కిలోమీటర్లు, పుదుచ్చేరికి 320 కిలోమీటర్లు.. నెల్లూరుకు 370 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందని వాతావరణశాఖ తెలిపింది. పశ్చిమ వాయవ్య దిశగా 15 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని ప్రకటించింది. దీని ప్రభావంతో దక్షిణకోస్తా, రాయలసీమలోని కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్ఆర్ జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. పెన్నా పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. సహాయక చర్యల కోసం జిల్లాల్లో 5 ఎస్డీఆర్ఎఫ్, 2 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అధికారులు సిద్ధంగా ఉంచారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**తెలంగాణ వీణ/ఓయూ:**



దళిత బహుజన సామాజిక, స్వరాష్ట్ర తెలంగాణ ఉద్యమంలో , టీ జేఏసీలో క్రియాశీలక పాత్ర పోషించిన, ఓయూ రిటైర్డ్ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, సేవలు గుర్తించి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ గా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల పక్షాన, ప్రత్యేకంగా దళిత బహుజన సబ్బండ పీడిత వర్గాల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలంగాణ స్టూడెంట్ పొలిటికల్ జాక్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఓయూ రీసెర్చ్ స్కాలర్, కాంగ్రెస్ నాయకులు వలిగొండ నరసింహ అన్నారు.

# పంచాయతీల విలీనంపై వివరణ ఇవ్వండి...

## రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు - తదుపరి విచారణను ఈనెల 21కి వాయిదా

**తెలంగాణవీణ, మేడ్చల్ జిల్లా ప్రతినిధి**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని రాంపల్లి దాయర, కీసర, బోగారం, యాద్గారపల్లి గ్రామాలను సమీప మున్సిపాలిటీలో విలీనం చేయడంపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు సంబంధిత అధికారులకు నోటీసులు జారీచేస్తూ తదుపరి విచారణ ఈనెల 21కి వాయిదా వేసింది. పైన పేర్కొన్న గ్రామాలను మున్సిపాలిటీల నుంచి తొలగించి పంచాయతీ లుగానే కొనసాగించాలని రాంపల్లి దాయరకు చెందిన మాజీ వార్డు మెంబర్ ముక్క మహేందర్, మాజీ సర్పంచ్ గంగి మల్లేశ్, మాజీ ఉప సర్పంచ్ కందాడి శ్రీనివాస్ రెడ్డి , బి.రాంబాబు, జిలాలీ యాదవ్, జై .మహేందర్ భూపతి , కౌకుట్ల. శ్రీకాంత్ రెడ్డి ,ఎస్. భూపాల్ రెడ్డి , సి.హెచ్ నాగరాజు, ఎస్ సుదర్శన్ లు హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ అశోక్ ఆరాదే. జస్టిస్ శ్రీనివాసరావు ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరపున న్యాయవాది పూస మల్లేశ్, బి. హనుమం తు, ఎం.నర్సింహ వాదనలు వినిపించారు. పైన తెలిపిన గ్రామాలను మున్సిపాలిటీల్లో కలుపుతూ సెప్టెంబర్ 2, 2024న రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో నంబర్ 3ని వెంటనే రద్దు చేసి తమ గ్రామాలను పంచాయతీలుగానే కొనసాగించాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చడం అంటే భారత రాజ్యాంగంలోని 73వ రాజ్యాంగ సవరణ చట్టం నిబంధనలలోని పార్ట్-9ని ఉల్లంఘించినట్లేనని తెలిపారు. ఆర్టికల్ 243 ఈ ప్రకారం ఐదేళ్ల పదవీకాలం పూర్తి కాగానే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి. కానీ, ఫిబ్రవరి 2, 2024 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసినా నేటికి ఎన్నికలను నిర్వహించ లేదన్నారు. పంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చాలంటే జనాభా పెరుగుదలపై ఆధారపడి ఉంటుందని.. అంతేకాకుండా గ్రామ పంచా యతీల్లో వ్యవసాయం, వివిధ ఉపాధి పనుల మార్పులపై ప్రభావం చూపుతుందని చెప్పారు. అయినా ప్రభుత్వం మార్చాలని నిర్ణయించినప్పుడు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018లోని నిబంధనలను అనుసరించాలి కానీ అవేమీ అనుసరించకుండా పంచాయతీలను మార్చడంతో అక్కడ ఉపాధి కూడా కరువై మహాత్మాగాంధి ఉపాధి పనుల కింద కీసర మండలంలో దాదాపు 2900 మందికి ఉపాధి లేకుండా పోతుందని ధర్మా సనం దృష్టికి తెచ్చారు. మున్సిపాలిటీల్లో కలిపిన గ్రామాలను తిరిగి పంచాయతీలుగా మార్చి అక్కడ నివసిస్తున్న జనాభాను ఆదుకోవాలని ధర్మాస నాన్ని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం... ప్రభు త్వానికి నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచార ణను ఈనెల 21కి వాయిదా వేసింది. ఆలోపు కౌంటర్ దాఖలు చేయాలని ధర్మాసనం ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

మోటకొండూరు పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల సభ్యత్వ నమోదు ఇంచార్జ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఉట్కూరు అశోక్ గౌడ్ పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ జిల్లాలో మోటకొండూరు మండలం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మొదటి స్థానంలో ఉండాలని ఆ విధంగా అందరూ సభ్యత్వ నమోదును చేయిస్తారని నిర్దేశించారు. సభ్యత్వ నమోదు ద్వారా రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయని అందుకు తగ్గట్టుగా ప్రతి కార్యకర్త పనిచేయాలని దిషా నిర్దేశం చేశారు.ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు తండ కృష్ణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, సీనియర్ నాయకులు పీసరి తిరుమలరెడ్డి, మండల సభ్యత్వ నమోదు ప్రముఖ మల్ల అశోక్, మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు, మండల యువమోర్చా అధ్యక్షులు భూమండ్ల సతీష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్, భూత్ అధ్యక్షులు రేగు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దివ్య విమాన గోపుర మునకు బంగారు తపాడం కోసం విరాళం

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

శ్రీనగర్ కాలనీ హైద్రాబాద్ వాస్తవ్యులు రామకృష్ణా రెడ్డి లింగారెడ్డి శ్రీ స్వామి వారి దివ్య విమాన గౌపురమునకు బంగారు తాపడం నిమిత్తము రూ.2,00,116/- విరాళము చెక్కు కార్యనిర్వహణాధికారి భాస్కర్ రావు కి అందజేశారు



# యువత నిరుత్సాహ పడకుండా ప్రయత్నిస్తే ఏదైనా సాధించవచ్చు:ప్రభాకర్

**తెలంగాణ వీణ/నాచారం:**

యువత ఒక ఉద్యోగం కొరకు ప్రయత్నించి అది రాలేదు అని నిరుత్సాహ పడకుండా మరో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయితే కచ్చితంగా ఉద్యోగం సాధిస్తారు అని రాచకొండ రన్నర్స్ అధ్యక్షులు ప్రభాకర్ తెలిపారు. రాచకొండ రన్నర్స్ ప్రభాకర్ ఆధ్వర్యంలో కోచింగ్ తీసుకున్న హర్షవర్ధన్ రెడ్డి కి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉద్యోగం రావడం తో శాంతివనం పార్కులో ఆయనను కుటుంబసభ్యులతో కలిసి సన్మానించడం జరిగింది. హర్షవర్ధన్ రెడ్డి తనకు ఎస్సై ఉద్యోగం రాలేదు అని నిరుత్సాహ పడకుండా మరో ప్రయత్నంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం సాధించడం చాలా గర్వకారణం. త్వరలో జరిగే గ్రూప్-1 పరీక్షలలో కూడా ఉత్తీర్ణత సాధించి గ్రూప్ వన్ ఆఫీసర్ కావాలని, హర్షవర్ధన్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని రాచకొండ రన్నర్ అధ్యక్షులు ప్రభాకర్ తెలిపారు. హర్షవర్ధన్ మాట్లాడుతూ ఈ విజయానికి కారణం అయినటువంటి మా కుటుంబ సభ్యులకు,రాచకొండ రన్నర్స్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు కట్ట శేఖర్, బీసీ,ఎస్సీ,ఎస్టీ విద్యార్థి నాయకుడు నరసింహ నాయక్, పోచారం ఎస్సై నాగార్జున రెడ్డి, హర్షవర్ధన్ కుటుంబ సభ్యులు భార్య వర్షిని భాను, మామ చంద్రబాను, రాచకొండ రన్నర్ సభ్యులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై దాడుల నివారణకు కమిటీలను నియమించాలి..

**తెలంగాణవీణ,హైదరాబాద్**

జర్నలిస్టులపై దాడులను నివారణ కోసం జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని కొడుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్ మెంట్ (ఐ అండ్ పిఆర్) కమీషనర్ హనుమంతరావును కలసి వినతి పత్రం సమర్పించారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, తోకల అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు చాప రవీందర్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ దాడుల నివారణ కోసం రాష్ట్ర స్థాయితో పాటు అన్ని జిల్లాలలో కమిటీలను పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వమే స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వ ఉత్తర్వులు 239ని తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలో ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే చిన్న పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయాలని, అదేవిధంగా ఏబిసిడి వర్గీకరణను తొలగించాలని వారు కోరారు. చిన్న పత్రికలతో పాటు మీడియాకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని వారు కోరారు.



# జర్నలిస్టు నేత నర్సింగ్ రావుకు నివాళులు...

**తెలంగాణవీణ, హైదరాబాద్**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, ఈనాడు రిపోర్టర్ ఎర్రం నర్సింగ్ రావు ప్రథమ వర్ధంతి బుధవారం కవాడిగూడలోని ఆయన నివాసం వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, హెచ్ యూజే కార్యనిర్వాహక కార్యదర్శి నాగవాణి తదితరులు పాల్గొని నర్సింగ్ రావు చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, నర్సింగ్ రావు జ్ఞాపకాలను గుర్తు చేశారు. నర్సింగ్ రావు ఒక జర్నలిస్టుగా, ఫెడరేషన్ నాయకుడిగా సమాజానికి, జర్నలిస్టులకు చేసిన సేవలను ఆయన కొనియాడారు. నర్సింగ్ రావు లేని లోటు పూడ్చలేనిదని, ఆయన మరణం అత్యంత విషాదకరమని అన్నారు.



# చెత్తరహిత డివిజన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యం... కార్పొరేటర్ బన్నాల

**తెలంగాణ వీణ, ఉప్పల్....**

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శానిటేషన్ సిబ్బందితో బుధవారం కార్పొరేటర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.కార్పొరేటర్ గీతా ప్రవీణ్ చిల్కానగర్ డివిజన్ శానిటేషన్ సిబ్బంది శానిటేషన్ సూపర్వైజర్, ఎస్ఎఫ్ లు, జవాన్లతో కార్పొరేటర్ కార్యాలయంలో చిల్కానగర్ డివిజన్ లో ని శానిటేషన్ సిబ్బంది పనితీరును, ఇంటింటికి వెళ్లే గార్బేజ్ సేకరించే రిక్షాల పనితీరుపై సమీక్షించారు. అనంతరం వారు సిబ్బందితో మాట్లాడుతూ జీవిపీ పాయింట్స్ వద్ద కెమెరాలు ఏర్పాటు కు కాలనీలా సంఘాలు ముందుకు వస్తున్నాయని వారితో సమన్వయ పరుచుకుంటూ జివిపి పాయింట్లు వద్ద ఎటువంటి చెత్త పడకుండా చూడాలని అదేవిధంగా స్లీపింగ్ వ్యవస్థ లో ఎటువంటి అలసత్వం లేకుండా పని జరగాలని వారిని ఆదేశించారు. సిబ్బంది కొరత ఉందని ఈ సందర్భంగా కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. కార్పొరేటర్ జిహెచ్ఎంసి కమిషనర్ తో మాట్లాడి సిబ్బందిని పెంచే ఏర్పాటు మరియు వారి వేతనాల పెంపు గురించి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమీక్ష సమావేశంలో సానిటరీ సూపర్వైజర్ జగన్ ఎస్ఎఫ్ఏలు జవాన్లు పాల్గొన్నారు.అనంతరం సానిటరీ చిల్కానగర్ డివిజన్ కి సానిటరీ సూపర్వైజర్ గా పదోన్నతి పొందిన జగన్ ను శాలువాతో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ సత్కరించారు.



# విపక్షనేతగా కెసిఆర్ వైఫల్యం

## కనీస మర్యాద పాటించడంలో విఫలం

## అధికారం లేకపోతే బయటకు రాని వైనం

హైదరాబాద్,అక్టోబర్16(తెలంగాణ వీణ):

కెసిఆర్ తీరు ఎవరికీ అర్థం కావడం లేదు. ప్రతిపక్ష నేతగా ఉన్నా ప్రజల్లోకి రావడం లేదు. అంతా కొడుకు, అల్లుడు చూసుకుంటున్నారు. అధికారం కోల్పోవడంతో ఇక ప్రజలతో తనకేమి పని అన్న ధోరణిలో ఉన్నట్లుగా ఉన్నారు. బిఆర్ఎస్ కూడా విమర్శలే లక్ష్యంగా పని చేస్తోంది. తమ హయాంలో భ్రష్టు పట్టించిన అంశాలకు సమాధానాలు చెప్పడం లేదు. వారసత్వంగా అందించిన సమస్యలపైనా చర్చించడం లేదు. ప్రతిరోజూ కెటిఆర్, హరీష్ రావులు అనేక సమస్యలు ప్రస్తావిస్తూ దాడి చేస్తున్నారు. ఇవన్నీ పదేళ్లుగా తమ హయాలంలో ఉన్నవే అని గుర్తించ లేక కాదు. తప్పులను రేవంత్ ఖాతాలో వేయాలన్న దుర్బుద్ధి తప్ప మరోటి కాదు. అదే సమయంలో ఎర్రవెల్లి ఫామ్ హౌజ్‌లో కెసిఆర్ విశ్రాంతి కొనసాగిస్తున్నారు. తొలినాళ్లలో ప్రగతి భవన్‌లో ఒక్కనాడు కూడా సామాన్యుల కు ప్రవేశం లేకుండా చేశారు. అలాంటి కేసిఆర్‌కు ప్రజల మీద హఠాత్తుగా ప్రేమ పుట్టుకు వచ్చింది. అధికారం పోయిన వెంటనే ఎర్రవెల్లికి బస్సులు వేసుకుని సామాన్యులు తమకుతాముగా పరుగెత్తుకుంటూ వచ్చారు. వారిని సాదరంగా ఆహ్వానించి భోజనాలు పెట్టించారు. ఓటమి చెందినా హుందాగా స్వీకరించలేక పోయారు. పదేండ్ల పాటు తనకు అధికారం చేయడానికి అవకాశం ఇచ్చిన ప్రజలకు కనీసం ధన్యవాదాలు తెలియజేయలేదు. ప్రజాతీర్పును స్వీకరిస్తున్నానని ప్రకటించలేదు. విజయం సాధించిన కాంగ్రెస్‌కు నోటిమాటగా నైనా శుభాకాంక్షలు తెలియజేయలేదు. సాధారణంగా కొత్త ముఖ్యమంత్రి ఎవరైనా దిగిపోతున్న సిఎం శుభాకాంక్షలు, అభినందనలు తెలుపుతారు. ఆ కనీస మర్యాదను కూడా కెసిఆర్ పాటించలేదు. పది నెలలు గడిచినా కెసిఆర్ తను నిర్మించుకున్న సౌధం నుంచి ప్రజల్లోకి రావడం లేదు. ప్రజల సమస్యలను చర్చించడం లేదు. ఫామ్‌హౌస్‌కు బలవంతంగా తీసుకుని వచ్చిన వారిని మాత్రం కేసీఆర్ కలుసుకున్నారు. ఏదేమైనా కేసీఆర్ వ్యవహరించిన తీరు మాత్రం తెలంగాణ ప్రజలను కూడా అవమానించడమే. ప్రజల తీర్పు పట్ల ఆయన అసంతృప్తిగా ఉన్నా...అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ప్రజలకోసం పోరాడే నేతగా నిరూపించుకోవాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు. విపక్ష నేతగా తన బాధ్యతను నిర్వహించాలి. మంచి సలహాలు ఇచ్చి తెలంగాణ అభివృద్ధిలో భాగం కావాలి.



# కుల గణన కాదు..ప్రజలను ఏకం చేయాలి

## దేశమంతా ఒక్కటే అన్న భావన రావాలి - ఉమ్మడి పౌరస్మృతితోనే అది సాధ్యం

న్యూఢిల్లీ,అక్టోబర్16(తెలంగాణ వీణ):

కులాల కుంపట్లు రగిలించడమే లక్ష్యంగా రాజకీయాలు నడుస్తున్నాయి. బిసి కులగణనే ఇందుకు నిదర్శనం.దేశంలో పౌరులంతా ఒక్కటే అన్న భావన రాకుండా రాజకీయ పార్టీలు చాలా తెలివిగా తమ చాతుర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. ప్రజల్లో కులమతాలు, వర్గ విభేదాలు లేకుండా అంతా భారతీయులమే అన్న భావన లేకుండా చేస్తున్న వారిలో విపక్షాలు ముందు వరసలో నిలుచున్నాయి. అందుకే వారు తమ ఓటు బ్యాంక్ రాజకీయాలను ప్రయోగిస్తున్నారు. ప్రజలు ఎప్పటికీ ఒక్కటి కాకుండా చూసుకోవడం వాటి లక్ష్యంగా కని పిస్తోంది. ఉమ్మడి పౌరస్మృతి విషయంలో రాజకీయపార్టీలు అనుసరిస్తున్న తీరు దేశద్రోహ చర్యగానే భావించాలి. ఎందుకంటే ఏ దేశంలో అయినా ప్రజలందరికీ ఒకేరకమైన హక్కులు ఉంటాయి. ఒకే రకమైన చట్టాలు ఉంటాయి. కానీ ఏం దౌర్భాగ్యమో భారత్‌లో మాత్రమే ఇలా వేర్వేరుగా చట్టాలు ఉంటాయి. ఉండాలని కమ్యూనిస్ట, కాంగ్రెస్ పార్టీలు కోరుకుంటున్నాయి కూడా. చట్టాలు ఒకేరకంగా ఉండడానికి వీలులేదన్న కుత్సిత భావనలో రాజకీయపార్టీల నేతలు ఆలో చిస్తున్నారు. ఈ విషయంలో కమ్యూనిస్టు లంత గోడవాటం గాళ్లు ..దేశంలో మరొకరు ఉండరు. చైనా, రష్యా, క్యూబా గురించి మాట్లాడుతున్న ఎర్ర జెండా వాళ్లకు భారత్‌లో మాత్రం ప్రజలందరి రక్తం ఒక్కటే అన్న సోయి ఉండదు.ఎవరి రక్తం వారిదే అన్న వాదన లో ఉంటారు. ఉపన్యాసాలు ఇచ్చే సమయంలో మాత్రం మనమంతా ఒక్కటే.. మనందరిలోని రక్తమంతా ఒక్కటే అంటారు. కులమతాల అడ్డుగోడలు తొలగాలనేది వారే.. కులమాతాలకు అనుగుణంగా చట్టాలు ఉండాల్సింది అని పట్టుబడేది వారే.ఇలా అయితే దేశం మరో వందేళ్లయినా అభివృద్ధి చెందదని గుర్తించాలి. కమ్యూనిస్టులు.. వారిని అనుసరిస్తున్న వారు తమ ఆలోచనా ధోరణి బూజుపట్టిందన విషయం తెలుసు కోవడం లేదు. ఉమ్మడి పౌరస్మృతి విషయంలో వారు ఆడుతున్ననాటకాలు దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి తప్ప మరోటి కాదు. మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలకు అతీతంగా దేశంలోని పౌరులందరికీ ఒకే చట్టం వర్తించాలన్నది బిల్లు లక్ష్యం. నిజానికి మతాచారాలు ఎవరికి వారు నిర్వహించుకోవచ్చు. మర్డర్లు, రేపులు, దొంగతనాలు, పెళ్లిల్లు చేసుకునే సమయంలో చట్టం అందిరికీ ఒకేలా ఉండాలి. అంటే.. పెండ్లిళ్లు, విడాకులు, వారసత్వం, దత్తత, జీవన భృతి అంటే..భరణం, మనోవర్తి, ఇతరత్రా మొదలైన అన్ని అంశాల్లో కుల, మత, వర్గాలకు అతీతంగా పౌరులందరికీ ఒకే చట్టం ఉండాలన్న విశాల దృక్పథాన్ని విపక్షాలు అడ్డుకుంటున్నాయని గుర్తించాలి. నిజానికి దేశంలో ఇప్పటి వరకు మతపరమైన చట్టాలే ఉన్నాయి. హిందూ వివాహ, వారసత్వ చట్టాలు, షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు అమలవు తున్నాయి. వీటివల్ల ఎన్ని గందరగోళాలు వస్తున్నాయో చూస్తూనే ఉన్నాం. అందరిదీ ఒకే రక్తం అంటున్న వారు అందరికీ ఒకే రకమైన న్యాయం,చట్టం ఉండాలన్న సోయిని మరచి వ్యవహరిస్తున్నారు. మన దేశం ఒక లౌకిక రాజ్యంగా ఉండాలని, సర్వమత సమానత్వాన్ని పాటించాలని, అన్ని భాషలను గుర్తించి గౌరవించాలని రాజ్యాంగంలో అనేక అంశాలను చేర్చారు. కానీ ఇన్నేళ్లయినా కుల మతాల కారణంగా ప్రజలందరూ భయం భయంగా బతికే వాతావరణం దేశంలో చూస్తున్నాం. కులమతాలు వారి ఆచార వ్యవహారాలు ఇంటికే పరిమితం కావాలి. చట్టం ముందు అంతా ఒక్కటే అన్న భావనరావాలి. అంటే ఉమ్మడి పౌరస్మృతి ద్వారానే ఇది సాధ్యం అవుతుంది. భారత దేశ సమగ్రతను, సమ భావాన్ని గౌరవించే వాళ్ళందరూ ఏకోన్ముఖంగా పౌరస్మృతిని కోరాల్సిందే. నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత భారత దేశాన్ని ఐక్యంగా ఉంచాలని చేస్తున్నప్రయత్నాలకు అడుగడున్నా అడ్డుకుంటున్నారు. రాజ్యాంగానికి ప్రమాదం వచ్చిందని గగ్గోలు పెడుతున్నారు. వీరి మాటలు పట్టించుకుని ఉంటే కాశ్మీర్‌లో 370 రద్దయ్యేది కాదు. ఎందుకంటే వారికి ఓట్లు తప్ప దేశం గురించి పట్టదు. దేశాన్ని ఎందుకు విడదీశారో..మతప్రాతిపదిక ఎందుకు ఆ పనిచేశారో చర్చ చేయరు. భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా అమలు కావాలంటే ఏకభావన రావాలి. సమాన హక్కులు ఉండాలి. ప్రజలంతా ఒక్కటే అన్న భావన పాదుకొల్పాలి. ఇంకా పేదలను పేదలుగా, మైనార్టీలను ఇంకోరకంగా చూసే సంస్కృతి పోవాలి. దానిని వదిలి కులగణన చేయాలన్న తీరు సరికాదాఉ. ప్రతి ఒక్కరూ మనమంతా ఒక్కటే అన్న భావన కోసం చేసే ఎలాంటి ప్రయత్నాన్ని అయినా స్వాగతించాల్సిందే. ప్రజా వ్యతిరేక చర్యలను రెచ్చ గొడుతూ.. మతోన్మాదాన్ని రెచ్చ గొడుతూ ప్రజల మధ్య మతాల పేర్లతో వైషమ్యాలను సృష్టిస్తూ భౌతికంగా దాడులు చేసుకునే వాతావరణాన్ని దూరం చేయాలి. అనేక భాషల ప్రజలు, అనేక మత విశ్వాసాలతో ఉన్నవారంతా కలసి మెలసి ఒకే రాజ్యంలో సహజీవనం చేసే సత్ సాంప్రదాయం భారత ప్రజల మధ్య ఉన్నది. అది ఇక నిరంతరంగా సాగాలి. జాతీయోద్యమంలో చీలిక తెచ్చేందుకు బ్రిటిష్ పాలకులు విభజించి పాలించు సూత్రంలో భాగంగా భారతీయ ప్రజల మధ్య హిందూ, ముస్లిం మతాల పేరుతో ప్రజల్ని విభజించే కార్యక్రమం చేసింది. రాజకీయ నాయకుల పుణ్యమా అని నేటికీ అదే కొనసాగు తోంది. అది పోవాలంటే ప్రజలంతా ఒక్కటే అన్న భావన రావాలి. ప్రజల్లో చట్టాల పట్ల గౌరవం ఉండాలి. నీకో చట్టం..నాకో చట్టం అన్న భావన ఉండరాదు. ప్రజల మధ్య ఐక్యత, దేశ సమగ్రత కాపాడుకోవడానికై అన్ని మతాలను సమభావనతో చూసేలా చట్టాలు ఉండాలి. మతాల ఆధారంగా చట్టాలు ఉండరాదు. ప్రజల ఆధారంగా చట్టాలు ఉండాలి. రాజకీయ పార్టీలు కళ్లు తెరవకుంటే నష్టపోయేది ప్రజలే. ప్రజలు ఈ విషయం లో రాజకీయ పార్టీలను నిలదీయాలి.

# కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు

## రబీ సీజన్‌లో పంటల కనీస మద్దతు ధర పెంపు

## కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ,అక్టోబర్16(తెలంగాణ వీణ):

మోడీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక ప్రకటనలు చేశారు. ఒకవైపు కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు కానుకగా ఇస్తూనే మరోవైపు రైతులకు కూడా ప్రభుత్వం భారీ దీపావళి కానుకగా ఇచ్చింది. వాస్తవానికి రబీ సీజన్‌లో పంటల కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)ని కేంద్రం పెంచింది. ఇందులో గోధుమ పంటకు క్వింటాల్‌కు రూ.150, ఆవాల పంటపై క్వింటాల్‌కు రూ.300 చొప్పున పెంచారు.రైతులకు దీపావళి కానుకగా రావి పంటల ఎంఎస్‌పిని కూడా పెంచాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. నివేదిక ప్రకారం.. మార్కెటింగ్ సీజన్ 2025-26 కోసం ప్రభుత్వం రబీ పంటలకు కొత్త కనీస మద్దతు ధర (%మీగ్రా%)ని నిర్ణయించింది. ఇందులోభాగంగా గోధుమల ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.150 పెంచి రూ.2,425కి చేరుకుంది. ఇది ఇప్పటివరకు క్వింటాల్‌కు రూ.2,275గా ఉంది. ఆవాలపై ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ.300 పెంచి క్వింటాల్‌కు రూ.5,650 నుంచి రూ.5,950కి పెరిగింది. అదేవిధంగా, కందుల ఎంఎస్‌పిని క్వింటాల్‌కు రూ.210 పెంచాలని నిర్ణయించారు. దాని కొత్త ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.5,650గా మారింది. ఇది గతంలో క్వింటాల్‌కు రూ.5440గా ఉంది. ఇది కాకుండా కందులుపై ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.275 పెంచి క్వింటాల్‌కు రూ.6,425 నుంచి రూ.6,700కి పెంచారు. కుసుమ ధర రూ.5,800 నుంచి రూ.140 పెరిగి రూ.5,940కి చేరింది.రైతులకు వారి పంటలకు ప్రభుత్వం హామీ ఇచ్చే కనీస మద్దతు ధర ఎమ్ఎస్పీ అంటారు. ప్రభుత్వం రైతుల నుంచి పంటలను కొనుగోలు చేసే ధర ఇది. పంటల ధరల్లో హెచ్చుతగ్గుల వల్ల నష్టాల నుంచి రైతులను రక్షించడమే దీని లక్ష్యం. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ .. రైతుల సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉందన్నారు. పంజాబ్-హర్యానా సరిహద్దులో ఉన్న రైతుల గురించి కూడా ప్రస్తావించారు. రైతుల సంక్షేమానికి పూర్తి కట్టుబడి ఉన్నామని, రైతులకు మేలు చేసే అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

# గ్రామాల పరిశుభ్రతకు పెద్దపీట

## తడిపొడి చెత్తను వేరు చేయండి

నిజామాబాద్,అక్టోబర్16(తెలంగాణ వీణ):

స్వచ్ఛసర్వేక్షణ కోసం ఇంటింటికి తడి, పొడి చెత్తను విడివిడిగా ప్రతి రోజు సేకరించాలని ఇందుకు మండల పరిషత్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అధికారులు సూచించారు. ప్రతి గ్రామంలో స్మృతి వనం ఏర్పాటు చేయాలని, డంపింగ్ యార్డు, శ్మశాన వాటికలను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. అటవీ సమీప గ్రామాల్లో మంకీ ఫుడ్ కోర్ట్ కోసం మొక్కలు నాటి సంరక్షించాలనిఅన్నారు. గ్రామాల్లో విద్యుత్ సౌకర్యాన్ని మెరుగు పరిచే దిశగా ఎంపీడీవోలు, విద్యుత్ ఏఈలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో చేపట్టిన కార్యక్రమాల తనిఖీకి విజిలెన్స్ బృందాలు రానున్నాయని, తనిఖీ బృందాలకు ఎలాంటి లోటు పాట్లు కనపడకుండా ప్రతిపాదించిన అన్ని పనులు పూర్తి చేయాలని అన్నారు. అందమైన ఆదిలాబాద్ జిల్లాగా మార్పునకు అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ దివ్యదేవరాజన్ అన్నారు. గ్రామాల్లో మిగిలి ఉన్న పనులు సరిదిద్దుకోవాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీకి జనాభా ప్రతిపాదికన నిధులు కేటాయించడం జరుగుతుందని, స్థానిక పన్నుల వసూళ్లు, ఇతరాత్ర నిధులతో పనులు చేపట్టాలని తెలిపారు. ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేయాలని, వచ్చే సంవత్సరానికి నర్సరీల్లో పెంచాల్సిన మొక్కలు, కావాల్సిన వాటిని ప్రణాళికలతో సమకూర్చుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ నిధుల నుంచి నర్సరీలకు పెన్సింగ్ ఏర్పాటు, వాటరింగ్ కోసం వ్యక్తులను నియమించుకోవాలని సూచించారు.

# దేశవ్యాప్తంగా 9 మంది వీఐపీలకు ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ తొలగింపు

## కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ,అక్టోబర్16(తెలంగాణ వీణ):

హైరిస్క్ జాబితాలో ఉన్న 9 మంది వీఐపీలకు నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్(ఎన్ఎస్‌జీ) కమాండోలను విత్ డ్రా చేసుకుని వారి స్థానంలో సీఆర్‌పీఎఫ్ కమాండోలకు బాధ్యతలు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్లు అధికారిక వర్గాలు బుధవారం తెలిపాయి. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బందితో కూడిన తాజా బెటాలియన్‌ను కూడా మంజూరు చేసింది. ఇటీవల పార్లమెంట్ సెక్యూరిటీ విధుల నుంచి ఉపసంహరించుకోబడిన సీఆర్‌పీఎఫ్-వీఐపీ సెక్యూరిటీ వింగ్‌ని ప్రముఖుల భద్రత కోసం వినియోగించనున్నారు. ప్రస్తుతం దేశంలో ఎన్ఎస్‌జీ 'బ్లాక్ క్యాట్' కమాండోల భద్రతలో 9 మంది వీఐపీలు ఉన్నారు. వీరందరికి కూడా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్‌పీఎఫ్)తో భద్రత కల్పిస్తారు. ఈ తరహా "జెడ్ ప్లస్" కేటగిరీలో ఉన్నవారిలో ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, యూపీ మాజీ సీఎం మరియు బీఎస్పీ అధినేత్రి మాయవతి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీరియర్ బీజేపీ నేత ఎల్‌కే అద్వానీ, కేంద్ర షిప్పింగ్ మంత్రి సర్బానంద సోనోవాల్, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం రమణ్ సింగ్ ఉన్నారు. జమ్మ కాశ్మీర్ మాజీ సీఎం గులాం నబీ ఆజాద్, ఎన్సీ నేత ఫరూఖ్ అబ్దుల్లా వంటి ప్రముఖులు కూడా ఈ సెక్యూరిటీ కవర్‌లో ఉన్నారు. ఆరు వీఐపీ సెక్యూరిటీ బెటాలియన్లు కలిగిన సీఆర్‌పీఎఫ్, దీని కోసం ఏడో బెటాలియన్‌ని స్వీకరించాలని కోరింది. తాజా బెటాలియన్ కొన్ని నెలల క్రితం పార్లమెంట్ రక్షణగా ఉండేది. గతేడాది పార్లమెంట్‌లో సెక్యూరిటీ ఉల్లంఘటన తర్వాత, సీఆర్‌పీఎఫ్‌ని తీసేసి పార్లమెంట్ రక్షణని సీఐఎస్ఎఫ్‌కి అప్పగించారు. కొత్త టాస్క్‌ని చేపట్టడం కోసం ముఖ్యమంత్రి భద్రతను ఎన్ఎస్‌జీ నుంచి సీఆర్‌పీఎఫ్‌కి మార్చడానికి ఆంధ్రప్రదేశ్ పోలీస్ టీం ఇటీవల ఢిల్లీ వెళ్లినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సమాచారం ప్రకారం.. ఈ తొమ్మిది మందిలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సీఆర్‌పీఎఫ్ చేపడుతున్న అధునాతన భద్రతా అనుసంధాన(ఏఎస్ఎల్) ప్రోటోకాల్‌ని కలిగి ఉంటారని తెలుస్తోంది. ఏఎస్ఎల్ ప్రోటోకాల్ ప్రకారం.. వీఐపీలు సందర్శించాల్సిన ప్రదేశం మొత్తం భద్రతా అధికారుల నిఘాలోకి వెళ్లిపోతుంది. ఇలాంటి ప్రోటోకాల్ కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, గాంధీ కుటుంబంలోని ముగ్గురితో సహా ఐదుగురికి ఈ ప్రోటోకాల్ ఉంది. యాంటీ టెర్రర్ ఆపరేషన్స్ నిర్వహించే ఎన్ఎస్‌జీ కమాండోలను ఇకపై పూర్తిగా టెర్రర్ ఆపరేషన్లపై దృష్టిసారించేలా చేయడం కేంద్ర ప్లాన్‌గా తెలుస్తోంది. వీరిని వీఐపీ భద్రత విధుల నుంచి తప్పించే ప్రణాళిక 2012లోనే తయారైంది. కేంద్రం ఎన్ఎస్‌జీని పునర్నిర్మాణం చేయాలని భావిస్తోంది. ఎన్ఎస్‌జి తీవ్రవాద వ్యతిరేక మరియు హైజాక్‌కి వ్యతిరేక ఆపరేషన్స్ చేయడానికి వీలు కలుగుతుంది. వీఐపీ భద్రతా నుంచి ఎన్ఎస్‌జీని విత్ డ్రా చేసిన తర్వాత 450 మంది భద్రతా బాధ్యతల నుంచి రిలీవ్ అవుతారు.

# తిరుమలలో నేడు పున్నమి గరుడ సేవ

తిరుమల,అక్టోబర్16(తెలంగాణ వీణ):

తిరుమలలో ఇటీవల శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. గురువారం అక్టోబర్17న పౌర్ణమి సందర్భంగా నెలవారీ గరుడసేవ జరగనుంది. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామి గరుడ వాహనంపై మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఇక, దసరా పండగ సెలవులు ముగిసినప్పటికీ తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారి దర్శనానికి కంపార్టుమెంట్లనీ నిండి వెలుపల క్యూలైన్లలో భక్తులు వేచిఉన్నారు. దీంతో టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు శ్రీవారి దర్శనానికి 6 గంటల సమయం పడుతుండగా, దర్శన టికెట్లు లేని భక్తులకు 20 గంటల్లో స్వామివారి దర్శనం లభిస్తున్నది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు ఉన్న భక్తులకు 5 గంటల సమయం పడుతుంది.ఇక సోమవారం అర్ధరాత్రి వరకు 75,361 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 28,850 మంది భక్తులు తలనీలాలు సర్పించుకున్నారు. కానుకల రూపంలో హుండీలో రూ.3.61 కోట్ల ఆదాయం సమకూరినట్టుగా టీటీడీ వెల్లడించింది. కలియుగ ప్రత్యక్ష దైవంగా భావించే తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకునేందుకు ప్రపంచ వ్యాప్తంగా భక్తులు తరలివస్తుంటారు. నిత్యం వేలాది మంది భక్తులు తిరుమల చేరుకుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు.

# ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం..

## పంజాబ్, హర్యాణా ప్రభుత్వాలపై సుప్రీం సీరియస్!

న్యూఢిల్లీ,అక్టోబర్16(తెలంగాణ వీణ):

దేశ రాజధాని ఢిల్లీలో రోజు రోజుకీ వాయు కాలుష్యం పెరిగిపోతోంది. ముఖ్యంగా చలికాలంలో ఎయిర్ క్వాలిటీ లెవెల్స్ దారుణ స్థితికి పడిపోతున్నాయి. ఈ సమస్యపై సుప్రీం కోర్టు బుధవారం సీరియస్ అయింది. రాజధానిలో గాలి కాలుష్యానికి ముఖ్యకారణం హర్యాణా, పంజాబ్ రాష్ట్రాల ప్రభుత్వమే నిర్లక్ష్యమని మండిపడింది. ఇంత తీవ్ర సమస్య ఉంటే ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా?.. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతారా? అని దేశ అత్యున్నత ఢిల్లీ పొరుగు రాష్ట్రాల తీరును ఎండగట్టింది. పంజాబ్ లోని రైతులు పంట ఎండు గడ్డి (మొద్దు)ని కాల్చడం వల్ల తీవ్ర వాయు కాలుష్యం ఏర్పడుతోందని గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణ నిపుణులు చెబుతున్నా.. ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకోవలేదో? అర్థం కావడం లేదని సుప్రీం కోర్టు త్రిసభ్యధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది.ముగ్గురు న్యాయమూర్తులు.. జస్టిస్ ఎహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఎ జి మసీహ్, జస్టిస్ అభయ్ ఎస్. ఓకా లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం హర్యాణా, పంజాబ్ రాష్ట్రాలలోని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ (సిఎక్యూఎం) అధికారులని ఢిల్లీ వాయు కాలుష్యానికి బాధ్యులుగా చేసింది. "హర్యాణా, పంజాబ్ రాష్ట్రాలలో పంట ఎండు గడ్డి కాల్చడంపై నిషేధం ఉన్నా రైతులు నియమాలను పాటించకపోతే వారిని ఎందుకు శిక్షించలేదు? హర్యాణాలో అయితే 2021 నుంచి ఇప్పటి వరకు కేవలం 200 మందిపై నామమాత్రంగా చర్యలు తీసుకున్నారు. అది కూడా ఏదో చిన్న ఫైన్ విధించి చేతులు దులుపుకున్నారు. అసలు అధికారులు పనిచేస్తున్నారా?. హర్యాణా, పంజాబ్ ప్రభుత్వాలు కోర్టు ఆదేశాలు పాటించవా?.. పాటించకపోతే తాము ఏమీ చేయలేమని చెప్పాలి? ఆ తరువాత మేము చర్యలు తీసుకుంటాం. ఈ విషయంలో చీఫ్ సెక్రటరీలపై ఎవరైనా రాజకీయ ఒత్తిడి చేస్తుంటే.. మాకు తెలియజేయాలి. వారికి కూడా కోర్టు సమన్లు జారీ చేస్తుంది. వాయు కాలుష్యంపై ఎందుకు చర్యలు తీసుకోలేదో? పంజాబ్, హర్యాణా చీఫ్ సెక్రటరీలు సమాధానం చెప్పాలి. ఇద్దరూ వారం రోజుల తరువాత కోర్టులో స్వయంగా హాజరుకావాలి." అని సుప్రీం కోర్టు త్రిసభ్య ధర్మాసనం వాయు కాలుష్యంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

# జీవితం

## జీవితాన్ని గురించి ఒకటి రాయాలనిపిస్తుంది

దుఃఖకర చీకటిని లోకము
తల్చుకుని వేదన చెందుతారు గానీ
స్పష్టమైన సంతోషాన్ని జ్ఞప్తితో
సెలబ్రేట్ చేసుకోవాలనుకోరు
సంతోష స్వరాలను సందడిగా
పూయించుకోకుండా
నిరాశను యదలో నింపుకుంటారు
చివరి దశ వరకు అసంతృప్తితో
స్నేహము చేసి జీవితాన్ని ముగిస్తారు

జీవితయాత్ర లో ప్రతిసారి
గాయాన్ని తలుచుకుంటూ
వృథ చెందే బదులు
గమ్యానికి మరోసారి
ప్రయత్నిస్తే ఎంత బాగుంటుంది

ఓడితే పోయేది ఏముంది
అనుభవాల ఆనవాళ్లు
భావితరాలకు దారి చూపే దీపాలు

జీవన యాతనలు, అవస్థలు
నిజమైన ఆత్మీయుల
హృదయ స్థానాన్ని
ఏ మాత్రం మార్చలేవు

జీవితపు భూతకాల జాడలే
మనకు ఓదార్పు గానములు
దుఃఖానికీ కారణాలను
తెలుసుకోకపోతే
పిచ్చి బాధను తలకిందులుగా
వేలాడదీసి కోదండం ఎలా వేయగలం

ఆనంద క్షణాలను గుర్తించి
ఆస్వాదించ లేకపోతే
జీవికి జీవిత పరమార్థం
ఇంకేం మిగిలివుంటుంది

ఐ. చిదానందం



# గత పదేళ్లలో మీరేం చేశారో గుర్తుకు తెచ్చుకోండి

## బీఆర్ఎస్ పనికట్టుకుని బురద జల్లే ప్రయత్నం- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**హైదరాబాద్,అక్టోబర్16(తెలంగాణ వీణ):**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. బీఆర్ఎస్ పనికట్టుకుని బురద జల్లే పనిలో పడ్డారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆరోపించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీకి కొంత సమయం ఇచ్చే వాళ్ళమని, కానీ కేటీఆర్.. హరీష్ లు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ కనిపించడం లేదు.. ప్రతిపక్ష నాయకుడు ఎవరు అనేది అర్థం అవ్వడం లేదని ఆయన అన్నారు. గత పదేళ్ల లో మీరేం చేశారో గుర్తుకు తెచ్చుకోండని, నేను ప్రతిపక్ష నేతగా ఉంటే.. నా వెంట ఉన్న ఆరుగురు ఎమ్మెల్సీలు లాక్కున్నా రన్నారు. గంట సమయం ఇవ్వకుండా నా సెక్యూరిటీ.. బుల్లెట్ ప్రూఫ్ తీసేశారని, మళ్ళీ ఇప్పుడు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారన్నారు షబ్బీర్ అలీ. 48 మంది ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయింపులు చేసింది మీరు అని, తలసాని టీడీపీ ఎమ్మెల్యేగా ఉండి మంత్రిగా ప్రమాణం చేయించారన్నారు. అప్పుడు గుర్తు లేదా.. సిగ్గులేకుండా ఇప్పుడు మాట్లాడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. మా పార్టీ ఇప్పటి వరకు ఎప్పుడు అలా చేయలేదని ఆయన అన్నారు. బీఆర్ఎస్ హయంలో మైనార్టీలకు ఏం చేశారు, మైనార్టీలకు మెడికల్ కాలేజి ఇచ్చారా..? అని ఆయన ప్రశ్నించారు. ఇందిరమ్మ కమిటీలతో ఇండ్లు ఇచ్చేందుకు జీఓ ఇచ్చారని, సోషల్ మీడియా లో ఇందిరమ్మ కమిటీల పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ప్రచారం చేసే వాళ్లకు సిగ్గు శరం ఉండాలని, పిచ్చి మాటలు మాట్లాడకండన్నారు. మైనార్టీల కోసం183 సీట్ల లా కాలేజి ఇచ్చామని, 2 ఫార్మసీ కాలేజీలు ఇచ్చామన్నారు. కేసీఆర్ కాలేజీలు మూసేశారు.. మేము తెరిపించే పనిలో ఉన్నామన్నారు. కేటీఆర్.. హరీష్ లకు డీఎస్సీ ఎలా వేయాలి..? తెలుసా మీకు.. గ్రూప్ పరీక్షలు ఎలా పెట్టాలి అనేది తెలుసా..? మేము డీఎస్సీ..గ్రూప్స్ ఎలాంటి వివాదం లేకుండా వేస్తున్నాం..మీ కంటికి కనిపించడం లేదా..? అని షబ్బీర్ అలీ అన్నారు. అంతేకాకుండా..'తెలంగాణ నీ లూటీ చేసిన దొంగలు బీఆర్ఎస్ వాళ్ళు, దొంగల గురించి ఏం మాట్లాడాలి. గురుకులాల కి లాక్ లు వేయడం కరెక్ట్ కాదు. మూడేళ్లు కేసీఆర్ ఇవ్వలేదు బకాయిలు. బీఆర్ఎస్ నేతలు.. వెంటపెట్టుకుని తాళాలు వేయించారు. కాంగ్రెస్ నీ బదానం చేసే పనిలో బీఆర్ఎస్ ఉంది. మోడీకి రేవంత్.. నేను భయపడము, ఈడీ విచారణకు ఇద్దరం వెళ్లినం.. మమ్మల్ని వదిలేయలేదు. మీరు వెళ్ళారా ఈడీకి, కోడి గుడ్డుకు ఇచ్చే పైసలు కూడా కేసీఆర్ పెండింగ్ పెట్టిండు, మూడేళ్లు గా బిల్లులు ఇవ్వకుండా ఆపింది కేసీఆర్. మూసీపై ఇంకా డీపీఆర్ కాలేదు, మీలాగా డీపీఆర్ లేకుండా ప్రాజెక్టులు కట్టం. డీపీఆర్ కాకుండా పని చేస్తే.. మేమే మా ప్రభుత్వాన్ని అడుగుతాం' అని షబ్బీర్ అలీ అన్నారు.

# జస్టిన్ ట్రూడో కారణంగా భారత్ - కెనడా మధ్య ఉద్రిక్తతలు

## రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు- తదుపరి చర్యలు తీసుకోవడానికి స్వేచ్ఛ ఉంది

### భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడి

**న్యూఢిల్లీ,అక్టోబర్16(తెలంగాణ వీణ):**

కెనడా-భారత్ మధ్య ఇటీవలి పరిణామాల తర్వాత, రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు త్వరలో ముగిసేలా కనిపించడం లేదు. ఈ అంశంపై తదుపరి చర్యలు తీసుకోవడానికి స్వేచ్ఛ ఉందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది. మరోవైపు, కెనడా నుంచి ప్రస్తుతం సంబంధాలు ఏ దిశలోనైనా ముందుకు సాగవచ్చనే సంకేతాలు అందాయి. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తండ్రి పిరె ఇలియట్ ట్రూడో కూడా గతంలో కెనడా ప్రధానిగా ఖలిస్థాన్ ఉగ్రవాదులకు ఊతమిచ్చారు. 300కుపైగా భారతీయ ప్రయాణికులతో కూడిన కనిష్క విమానాన్ని పేల్చటానికి ఉగ్రవాదులకు పరోక్షంగా దోహదం చేశారు. భారత్‌తో ఘర్షణాత్మక వైఖరి ప్రదర్శించారు. ఇప్పుడు ట్రూడో కూడా అదే బాటలో నడుస్తున్నారు. భారత్‌పై ఆర్థిక ఆంక్షలకు సంబంధించి కెనడా విదేశాంగ మంత్రి మిలోనీ జోలీ మాట్లాడుతూ.. అంతా టేబుల్‌పైనే ఉందని.. అంటే కెనడా తన వైఖరిని భారత్ ముందు తెరిచి పెట్టిందని అన్నారు. మరోవైపు విదేశీ వ్యవహారాల నిపుణుడు రాజీవ్ డోగ్రా స్పందిస్తూ.. "కెనడాతో మా వాణిజ్య సంబంధాలు చాలా పెద్ద భూభాగంలో లేవని, కెనడా ఆర్థిక ఆంక్షలు విధించినప్పటికీ, కెనడా ఎగుమతిదారులకు భారతదేశం కంటే ఎక్కువ నష్టం కలిగిస్తుంది." అని సమాధానమిచ్చారు. ట్రూడో ప్రభుత్వం భారత్‌పై ఎలాంటి ఆర్థిక ఆంక్షలు విధించాలని ప్రయత్నిస్తే, దాని పరిధి జీ7కి చేరుతుందని విదేశీ వ్యవహారాల నిపుణుడు ప్రొఫెసర్ స్వరణ్ సింగ్ చెబుతున్నప్పటికీ, ప్రధాని మోడీని ఈ బృందంలో చేర్చిన విధానం వల్ల అది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. సమ్మిట్‌లతో పాటు ఆహ్వానించడం వల్ల కెనడాకు ఏ భాగస్వామ్య దేశం మద్దతు ఉన్నట్లు అనిపించడం లేదు. ఆంక్షలు విధిస్తే అది కెనడా-భారత్ వాణిజ్య సంబంధాలకే పరిమితం అవుతుందని దీన్ని బట్టి స్పష్టమవుతోంది. తదుపరి వ్యూహంలో భాగంగా కెనడా అక్కడ విద్యనభ్యసించే విద్యార్థుల సంఖ్యను తగ్గించుకోవచ్చని, అయితే ఇప్పటికే సగానికి సగం తగ్గి ఇతర గమ్యస్థానాల వైపు వెళ్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా దౌత్య అధికారుల సంఖ్యను తగ్గించినందున, కెనడాకు పరిమిత సంఖ్యలో వీసాలు జారీ చేయబడతాయనే భయం ఉంది. దీని వల్ల కెనడాలో చదువుకునేందుకు వెళ్లే విద్యార్థుల విషయంలో భారత్‌కు నష్టం వాటిల్లవచ్చు. కెనడా మంగళవారం వియన్నా సమావేశాన్ని ప్రస్తావించింది. అటువంటి పరిస్థితిలో అంతర్జాతీయ స్థాయిలో సమస్యను లేవనెత్తడానికి ప్రయత్నించవచ్చా అనేది ప్రశ్న. దీనికి సంబంధించి రాజీవ్ డోగ్రా మాట్లాడుతూ.. కెనడా స్వయంగా వియన్నా కన్వెన్షన్ నిబంధనలన్నింటినీ పక్కన పెట్టిందని చెప్పారు. ఎందుకంటే కన్వెన్షన్ ప్రకా.., దౌత్యవేత్తలకు రోగనిరోధక శక్తి ఉంటుంది. వారిని చట్టపరమైన ప్రక్రియలోకి లాగలేరు. అటువంటి పరిస్థితిలో ఈ విషయాన్ని ఏ ప్రాతిపదికన లేవనెత్తవచ్చు? అదే సమయంలో కెనడా ఇప్పటి వరకు ఎలాంటి బాధ్యతారాహిత్యాన్ని ప్రదర్శిస్తోందని, కెనడా కూడా అలాంటి విషయాలను ఆ స్థాయిలో లేవనెత్తే ఆలోచనలో ఉన్నట్లు కనిపించడం లేదని ప్రొఫెసర్ స్వరణ్ సింగ్ అంటున్నారు. కెనడా ప్రభుత్వం ఈ విషయాన్ని ఫైవ్ ఐస్, జీ-7కి తీసుకువెళుతుందని తెలిపింది. ఈ దిశగా సోమవారం నాడు బ్రిటన్ ప్రధానితో కూడా పీఎం ట్రూడో చర్చించారు. గత ఏడాది కూడా ట్రూడో ఇదే వ్యూహంతో పనిచేసినప్పటికీ ప్రయోజనం లేదని నిపుణులు విశ్వసిస్తున్నప్పటికీ.. వచ్చే ఏడాది కెనడాలో జి-సెవెన్ సమ్మిట్ జరగనుందని, అక్కడికి ప్రత్యేక ఆహ్వానితుడిగా వెళ్లాలని భారత్ నిర్ణయించుకుంటే కెనడా ప్రతిష్టకు మేలు జరుగుతుందని స్వరణ్ సింగ్ అంటున్నారు. ఒక సమూహంగా బ్రిక్స్ యొక్క ప్రతిష్ట నిరంతరం పెరుగుతోందని.. అటువంటి పరిస్థితిలో, సవాళ్లతో చుట్టుముట్టబడిన జీ-7 భారతదేశం వంటి ఆర్థిక శక్తిని అసంతృప్తికి గురిచేయకూడదని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు కెనడా నుంచి అసంబద్ధ ప్రకటనలు వెలువడ్డాయని ప్రత్యేకించి స్వయంగా ప్రధాని నుంచి లాజిక్ లేని ఆరోపణలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కానీ భారత్ మాత్రం నిదానంగా నిశ్శబ్ద యుద్ధం చేస్తోంది. భారత్ గత ఏడాది 41 మంది కెనడా దౌత్యవేత్తలను దేశం విడిచి వెళ్లాలని కోరగా, ఇప్పుడు ఆరుగురిని బహిష్కరించింది. అటువంటి పరిస్థితిలో భారతదేశం యొక్క విధానం చర్యకు ప్రతి చర్య అనే చందంగా సాగుతోంది. కెనడా దూకుడు భాషపై భారత్ మర్యాదపూర్వకంగా స్పందించింది. ఇలాంటి పరిస్థితుల్లో కెనడాకు అంతర్జాతీయ సమాజం మద్దతుగా నిలిచే పరిస్థితి కనిపించడం లేదు. గతసారి కూడా ఈ విషయంలో అమెరికా కెనడాతో కొంతమేరకు చర్చలు జరపగా, ఇతర దేశాలు ఓటు బ్యాంకు రాజకీయాలపై ఏమీ మాట్లాడకుండా దూరంగా ఉన్నాయి.

# ఉచిత కంటి వైద్య శిబిరము

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యాదగిరి గుట్ట మున్సిపల్ కార్యాలయం లో అగర్వాల్ ఐ క్లీనిక్ భువనగిరి వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరము బుధవారము యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ సుధా హెమెంధర్ గౌడ్ అధ్వార్యం లో నిర్వహించారు ఈ సందర్భంగా యాదగిరి గుట్ట పురపాలక సంఘము లో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులు, సిబ్బందికి ఉచితంగా కంటి పరీక్షలు చేశారు మరియు కంటి పరీక్షలు అవసరం అయిన వాళ్ళకు కూడా పరీక్షలు చేశారు







# రైతులకు అనుకకూలంగా ప్రభుత్వం

## అనేక నిర్ణయాలు తీసుకున్నామన్న కోమటిరెడ్డి

## దీపావళికి ముందే మిగిలిన వారికి రుణమాఫీ

### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**నల్లగొండ,అక్టోబర్16(తెలంగాణ వీణ):**

రైతు సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ఎల్‌బీసీ బత్తాయి మార్కెట్ యార్డులో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యం పండుతుందని, రైతులు ధాన్యాన్ని ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే 24 గంటల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించే ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్ఎల్‌బీసీ వద్ద గతంలో బత్తాయి పండ్ల కోసం నిర్మించిన షెడ్డులో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. అనంతపూర్ తర్వాత నల్గొండ జిల్లాలోనే అత్యధికంగా బత్తాయి సాగు జరుగుతుందని, సుమారు 50,000 ఎకరాలలో బత్తాయి సాగు చేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భాగంగా నల్గొండ జిల్లాలో 375 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకే 152 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చామన్నారు. ఈ వారం చివరి వరకు అన్ని కేంద్రాలు ప్రారంభిస్తామని, కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే యంత్రాలు,తూకం యంత్రాలు, లారీలు, హమాలీల వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రెండు శుభవార్త లు చెప్పారు. నిడమానూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జానారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ క్రమంలో వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల రైతు భరోసా, రూ.2లక్షల రుణమాఫీ గురించి ప్రస్తావించారు. దీపావళి పండుగ కంటే ముందే మిగిలిన 4లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని తెలిపారు. త్వరలో రైతు భరోసా కూడా అందిస్తామని అన్నారు. పంటరుణం రూ.2 లక్షల కన్నా పైనున్న వారికి విడతల వారీగా డబ్బులు జమ చేస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ధాన్యం కొనుగోలు చేపడతామని.. రూ.500 బోనస్ కూడా ఇస్తున్నామని మంత్రి వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనుగుణమైన పరిపాలన అందిస్తున్నామని.. గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థలు చిన్నాభిన్నమైయ్యాని మంత్రి తుమ్మల అన్నారు. ాఒఃఅతోపాటు, నల్గొండ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేసి తీరుతామని తెలిపారు. కుందురు జానారెడ్డి1982 నుంచి రాజకీయాల్లో తన చేయి పట్టుకొని నడిపించారని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. తన రాజకీయ గురువు జానారెడ్డే అని ఆయన చెప్పారు. రాష్ట్ర రాజకీయాల్లోతనను నిలబెట్టింది జానారెడ్డి అని చెప్పుకొచ్చారు.12 శాఖల మంత్రిగా పని చేసిన జానా రెడ్డి తన్ను ప్రోత్సహించారని అన్నారు. జానారెడ్డి రాజకీయం అంటే నీతి నిజాయితీ నిబద్ధతతో ఉంటాయని మంత్రి తుమ్మల చెప్పారు.

# జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో ప్రసవాలు

**జగిత్యాల,అక్టోబర్16(తెలంగాణ వీణ):**

క్షేత్ర స్థాయిలో కీలక సేవలందిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పీహెచ్‌సీల వైద్యులు, ఆశాలు, ఏఎన్ఎంలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. వ్యాధిని గుర్తించి, చికిత్స అందించడం ద్వారా ప్రజలు దీర్ఘకాలిక రోగాల బారిన పడకుండా కాపాడుతున్నారు. గత సంవత్సరం రికార్డు ప్రకారం.. మొత్తం ప్రసవాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే 76.3% డెలివరీలు జరగడం సరికొత్త రికార్డు. అయితే.. గర్భిణులను కంటికి రెప్పలా కాపాడుతూ, వారిపై రూపాయి భారం పడకుండా ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు జరిగేందుకు ఆశాలు, ఏఎన్ఎంలు చేస్తున్న కృషి గొప్పది. అయితే తాజాగా జగిత్యాల ప్రభుత్వాసుపత్రిలో ఒక్క రోజులోనే రికార్డు స్థాయిలో ప్రసవాలు చేశారు వైద్యులు. జగిత్యాల జిల్లా ప్రభుత్వ మాత శిశు సంరక్షణ కేంద్రం ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో 24 గంటల్లో 25 ప్రసవాలు చేశారు.








# రెండు దేశాల సంబంధాల్లో పీటముడి

## ఉగ్రవాదం ఎగదోస్తున్నందుకే అని గుర్తించండి

### పాక్‌కు చురకలు వేసిన విదేశాంగ మంత్రి జయశంకర్






**ఇస్లామాబాద్,అక్టోబర్16(తెలంగాణ వీణ):**

పాకిస్థాన్‌లో జరుగుతోన్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో మాట్లాడిన భారత విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్.. షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి చురకలు వేశారు. సీమాంతర ఉగ్రవాదం గురించి ప్రస్తావించి విమర్శలు చేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలు ఎందుకు దెబ్బతిన్నాయో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. నమ్మకం, సహకారం, స్నేహం లోపిస్తే పొరుగువారు దూరమవుతారని వ్యాఖ్యానించారు. సరిహద్దుల్లో తీవ్రవాదం, ఉగ్రవాదం, వేర్పాటు వాద కార్యకలాపాలు ఉంటే.. ఆ రెండు దేశాల మధ్య వాణిజ్యం, అనుసంధానం, ప్రజల మధ్య సంబంధాలకు అవకాశం ఉండదని మంత్రి వ్యాఖ్యానించారు. ఎక్కడా కూడా పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. ఈ సమావేశం అనంతరం మంత్రి ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు పెట్టారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఎస్‌సీఓ సదస్సులో మన దేశం ప్రకటనను వినిపించాను. కల్లోల ప్రపంచంలో మనం ఎదుర్కొంటున్న సవాళ్లకు తగినవిధంగా ఎస్‌సీఓ స్పందించాలని అంటూ పలు అంశాలను ప్రస్తావించారు. 2019లో పూల్వామాలో సీఆర్పీఎఫ్ జవాన్ల కాన్వాయ్‌పై ఉగ్రదాడి జరిగింది. నాడు ఆ ఘటనలో 40 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోగా.. ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రతీకారంగా భారత వాయుసేన ఫిబ్రవరి 26న వైమానిక దాడులు చేపట్టింది. పాక్ భూభాగంలోని బాలాకోట్‌లోని జైషే మహ్మద్ ఉగ్ర స్థావరాలపై తెల్లవారుజామున బాంబుల వర్షం కురిపించింది. ఉగ్రవాదాన్ని తాము ఎన్నటికీ సహించబోమని ఈ ఘటనతో భారత్.. పాక్ సహా ప్రపంచదేశాలకు గట్టి సందేశమిచ్చింది. ఇక అప్పటినుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇదిలాఉంటే.. ఎస్‌సీవో సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన సభ్యదేశాల ప్రతినిధులకు పాక్ ప్రధాని మంగళవారం రాత్రి తన నివాసంలో విందు ఇచ్చారు. ఈసందర్భంగా జైశంకర్, షెహబాజ్‌లు కరచాలనం చేసుకొని కొద్దిసేపు మాట్లాడుకున్నారు. ఎస్సీవో సదస్సులో భారత బృందానికి జైశంకర్ నేతృత్వం వహిస్తారు. తొమ్మిదేళ్ల తర్వాత భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి పాకిస్థాన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. 2015 డిసెంబరులో అప్పటి విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుష్మాస్వరాజ్ పాకిస్థాన్‌లో పర్యటించారు.

# అదుపుతప్పి గుంతలో పడ్డ కారు

## ఏడుగురు మృత్యువాత

**మెదక్,అక్టోబర్16(తెలంగాణ వీణ):**

జిల్లాలోని శివంపేటలో బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు మృతి చెందారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు ఉన్నారు. ఉసిరికపల్లి వద్ద వేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రహదారిపైన ఉన్న గుంతలో పడి గాల్లోకి ఎగిరిపడింది. దీంతో రోడ్డు పక్కనే ఉన్న చెట్టును కారు ఢీకొట్టి.. కాల్వలోకి పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్ తీవ్ర గాయాల పాలయ్యారు. ఉసిరికపల్లి నుంచి వెల్దుర్తి వరకు రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతులను పాముబండ తండా, రత్నాపూర్, తాళ్లపల్లి వాసులుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఉత్తర నైజీరియాలో ఘోర విషాదం

## పెట్రోల్ ట్యాంకర్ పేలి 100 మంది మృతి

**జిగావా,అక్టోబర్16(తెలంగాణ వీణ):**

ఉత్తర నైజీరియాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఇంధన ట్యాంకర్ పేలి 100 మంది మృతిచెందగా.. 50 మందికి పైగా గాయపడినట్లు బుధవారం పోలీసులు తెలిపారు. ఉత్తర జిగావా రాష్ట్రంలో రహదారిపై పెట్రోల్ ట్యాంకర్ బోల్తా పడింది. అయితే సమీపంలో ఉన్న స్థానికులకు ఈ సమాచారం తెలిసింది. రోడ్డుపై పడిన ఇంధనాన్ని సేకరించే పనిలో ఉండగా హఠాత్తుగా మంటలు అంటుకుని ట్యాంకర్ పేలిపోయింది. దీంతో భారీగా మంటలు చెలరేగి పెద్ద ఎత్తున ప్రజలు ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మంగళవారం అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ట్యాంకర్ ప్రమాదానికి గురైంది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో హైవేపై బోల్తా పడింది. ప్రజలు పెట్రోల్ తీసుకుంటుండగా ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి ట్యాంకర్ ఒక్కసారిగా పేలిపోయింది. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. ట్యాంకర్‌కు దూరంగా ఉండమని ప్రజలను హెచ్చరించినప్పటికీ ఎవరూ వినిపించుకోలేదని, ఒక్కసారిగా మంటలు ఎగబడటంతో భారీగా ప్రాణనష్టం జరిగిందని అధికారులు చెప్పారు.

# హైకోర్టులోనూ ఐఏఎస్‌లకు చుక్కెదురు

## టాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాల్సిందే- సొంత రాష్ట్రాల్లోనే రిపోర్ట్ చేయాలి

### ఐఏఎస్ అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ

**హైదరాబాద్,అక్టోబర్16(తెలంగాణ వీణ):**

అనుకున్నదే అయ్యింది. తెలంగాణలోనే పనిచేస్తామంటూ పట్టుబట్టిన ఆ నలుగురు ఐఏఎస్ అధికారులకు హైకోర్టు ఊహించని సూచనలు అందజేసింది. వెంటనే కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ క్యాడర్ ఐఏఎస్?లు క్యాట్ ఆదేశాలపై హైకోర్టులో లంచ్?మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆమ్రపాలి, వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, వాణీప్రసాద్??ల లంచ్?మోషన్ పిటిషన్‌ను అనుమతించిన కోర్టు మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణ ప్రారంభించింది. దాదాపు 2 గంటల విచారణ తర్వాత తీర్పును రిజర్వ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అంతేకాకుండా సదరు అధికారులు తమకు కేంద్రం (డిఓపీటీ) డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ ఆదేశాల ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే రిపోర్ట్ చేయాలని సూచనలు ఇచ్చింది. మీ అభ్యర్థనపై కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ అనుకూలమైన తీర్పు ఇవ్వకపోతే కోర్టుకు రావటం సరికాదని తెలిపింది. ఒకవేళ మీ పిటీషన్ డిస్మిస్ చేస్తే మళ్లీ కోర్టుకే వస్తారని, పని చేసేందుకు ఎక్కడ అవకాశం కల్పిస్తే అక్కడకు వెళ్లి పని చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. వీటిపై విచారణ తర్వాత చేస్తామని తెగేసి చెప్పేసింది. ఫలితంగా తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో అఖిల భారత సర్వీస్ అధికారుల కేటాయింపులపై డీఓపీటీ ఆదేశాలకు అనుగుణంగా అలాటెడ్ రాష్ట్రాల్లో రిపోర్టు చేయాల్సిన తప్పని పరిస్థితి నెలకొంది. రొనాల్డ్‌రోస్, శివశంకర్, హరికిరణ్, ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ డీఓపీటీ ఉత్తర్వులపై తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తాము ఉన్న క్యాడర్ లోనే పనిచేస్తామని, బదిలీలు లేకుండా కొనసాగించాలని కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. విచారించిన క్యాట్, డీఓపీటీ ఉత్తర్వులను నిలిపేసేందుకు నిరాకరించింది.

# ఆర్‌ఎస్‌ఎస్‌ను నిషేధించాలి

### భారత దౌత్యవేత్తలపై ఆంక్షలు విధించాలి- కెనడా సిక్కు నేత, ఖలిస్తాన్ అనుకూల వాది జగ్మీత్ సింగ్ 1

**న్యూఢిల్లీ,అక్టోబర్16(తెలంగాణ వీణ):**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్)పై నిషేధం విధించాలని కెనడా సిక్కు నేత, ఖలిస్తాన్ అనుకూల వాది జగ్మీత్ సింగ్ డిమాండ్ చేశారు. భారత దౌత్యవేత్తలపై కూడా ఆంక్షలు విధించాలని మంగళవారం ఒట్టావాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ భారత్‌కు చెందిన హింసాత్మక, తీవ్రవాద, ఉగ్రవాద సంస్థ అని, అది కెనడాతో పాటు ఇతర దేశాలలో కూడా కార్యకలాపాలు నిర్వహిస్తుందని, ఆ సంస్థపై నిషేధం విధించాలని అన్నారు. భారత ప్రభుత్వం, ముఖ్యంగా మోడీ ప్రభుత్వం కెనడాలో దౌత్యవేత్తల ద్వారా క్రిమినల్ చర్యలకు పాల్పడుతోందని అన్నారు. కెనడియన్ నివాసాలపై, వ్యాపారాలపై కాల్పులు జరపడం, కెనడియన్లను చంపడం వంటి నేరపూరిత చర్యలు చేపడుతోందని, ఇది చాలా తీవ్రమైన అంశమని అన్నారు. కెనడియన్ల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్త చేస్తూ%?% తమ దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు.








తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
17 గురువారం, అక్టోబర్ 2024



# క్రీడలు





# గంభీర్-రోహిత్ బంపరాఫర్ ఇచ్చారు: సంజు శాంసన్

బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో టీమిండియా వికెట్ కీపర్ సంజు శాంసన్ సెంచరీ సాధించాడు. యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌కు విశ్రాంతి ఇవ్వడంతో ఓపెనర్‌గా బరిలోకి దిగిన శాంసన్ అదరగొట్టాడు. అయితే వైట్ బాల్ క్రికెట్ వరకే తాను పరిమితం కానని, టెస్టు క్రికెట్‌లోనూ భారత్ తరఫున సత్తాచాటాలని భావిస్తున్నట్లు సంజు శాంసన్ తెలిపాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గౌతమ్ గంభీర్ తనని భారత టెస్టు జట్టులోకి పరిగణిస్తున్నారని శాంసన్ చెప్పాడు.ఈ విషయాన్ని దులీప్ ట్రోఫీకి ముందే తనకి తెలియజేశారని, రంజీ ట్రోఫీ మ్యాచ్‌లను ఎక్కువగా ఆడమని సూచించారని తెలిపాడు. టీ20 వరల్డ్ కప్‌కు ఎంపికైన సంజు శాంసన్ ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు. అనంతరం జింబాబ్వే సిరీస్ ఆడిన శాంసన్ అర్ధశతకంతో మెరిశాడు. అయితే ఆ తర్వాత శ్రీలంక పర్యటనలో టీ20 సిరీస్‌లో రెండు మ్యాచ్‌ల్లో తుదిజట్టులో శాంసన్ అవకాశం దక్కించుకున్నాడు. కానీ రెండు మ్యాచ్‌ల్లోనూ డకౌటయ్యాడు. అనంతరం దులీప్ ట్రోఫీకి ఎంపికైన శాంసన్ సెంచరీతో మెరిశాడు. అదే జోరును బంగ్లాదేశ్ టీ20 సిరీస్‌లోనూ ప్రదర్శించాడు. " నాకు రెడ్ బాల్ క్రికెట్‌లో సత్తాచాటే నైపుణ్యం ఉంది. భారత్ తరఫున టెస్టుల ఆడటం నా కోరిక. టెస్టు క్రికెట్‌కు నన్ను పరిగణిస్తున్నట్లు టీమిండియా మేనేజ్మెంట్ దులీప్ ట్రోఫీకి ముందే తెలియజేసింది. రంజీ ట్రోఫీ మ్యాచ్‌లను సీరియస్‌గా ఆడమని సూచించింది" "ప్రస్తుతం నా సన్నద్ధత బాగుంది. శ్రీలంక సిరీస్ అనంతరం రాజస్థాన్ రాయల్స్ అకాడమీలో రాహుల్ ద్రవిడ్ సర్, జుబిన్ భారుచా సర్‌లతో నా ఆటపై శ్రమించాను. దులీప్ ట్రోఫీలో సాధించిన సెంచరీతో నాలో అత్మవిశ్వాసం మరింత పెరిగింది" అని సంజు శాంసన్ పేర్కొన్నాడు. కాగా, 29 ఏళ్ల సంజు శాంసన్ రంజీ ట్రోఫీలో కేరళ జట్టు తరఫున బరిలోకి దిగనున్నాడు. శుక్రవారం నుంచి కర్ణాటకతో ప్రారంభం కానున్న రెండో మ్యాచ్‌కు శాంసన్ అందుబాటులోకి వచ్చాడు.

# ఇషాన్ కిషన్ రీఎంట్రీ..



బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన టీమిండియా.. వచ్చే నెలలో సౌతాఫ్రికాతో మూడు టీ20ల సిరీస్ ఆడనుంది. నవంబర్ 8 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుండగా.. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని ద్వితీయ శ్రేణి జట్టుతో టీమిండియా బరిలోకి దిగనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ టోర్నీల నేపథ్యంలో ప్రధాన ఆటగాళ్లంతా టీ20 ఫార్మాట్‌కు దూరంగా ఉండనున్నారు. ఈ క్రమంలోనే సౌతాఫ్రికాతో టీ20 సిరీస్‌కు వెటరన్ ప్లేయర్లు పునరాగమనం చేసే అవకాశం ఉంది. స్టార్ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్‌తో పాటు ఇషాన్ కిషన్ తిరిగి భారత జట్టులో చోటు దక్కించుకోనున్నారు. ఇషాన్ కిషన్‌ను స్పెషలిస్ట్ ఓపెనర్‌గా ఎంచుకునే ఛాన్స్ ఉంది. వికెట్ కీపర్లుగా సంజూ శాంసన్, జితేశ్ శర్మలు ఎంపికవ్వచ్చు. జితేశ్ శర్మను పక్కన పెడితే తిలక్ వర్మకు చోటు దక్కుతుంది. బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌లో సత్తా చాటిన నితీష్ కుమార్ రెడ్డి తన స్థానాన్ని నిలబెట్టుకోనున్నాడు. రియాన్ పరాగ్, రింకూ సింగ్‌లు కూడా జట్టులో కొనసాగనున్నారు. స్పిన్నర్లుగా వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అక్షర్ పటేల్ ఎంపికయ్యే ఛాన్స్ ఉంది.

అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్‌లు పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. నితీష్ కుమార్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికైతే అతను ఈ సిరీస్‌కు దూరంగా ఉండనున్నాడు. బౌలింగ్ ఆప్షన్స్ ఎక్కువగా ఉండేలా ప్రణాళికలు రచిస్తున్న టీమిండియా మేనేజ్‌మెంట్.. బౌలింగ్ సామర్థ్యం కలిగిన బ్యాటర్లకే ప్రాధాన్యత ఇస్తోంది. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే కూడా ఈ సిరీస్‌కు ఎంపికయ్యే ఛాన్స్ ఉంది.

**సౌతాఫ్రికాతో టీ20 సిరీస్‌కు ఎంపికయ్యే భారత జట్టు(అంచనా):**

సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్(కీపర్), రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, రియాన్ పరాగ్, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, రుతురాజ్ గైక్వాడ్/తిలక్ వర్మ, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, జితేశ్ శర్మ(కీపర్), అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్

తుది జట్టు(అంచనా): ఇషాన్ కిషన్(కీపర్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, రియాన్ పరాగ్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, మయాంక్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్/హర్షిత్ రాణా

# హర్మన్‌ప్రీత్‌పై వేటు.. స్పందించిన బీసీసీఐ వర్గాలు!

మహిళల టీ20 ప్రపంచకప్ 2024లో భారత్ పేలవ ప్రదర్శన చేసింది. లీగ్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌లలో రెండు మాత్రమే గెలిచి.. ఇంటిదారి పట్టింది. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ హాఫ్ సెంచరీ చేసినా.. ఆమె నిదానంగా ఆడటం వల్లే ఓటమి ఎదురైందని సోషల్ మీడియాలో ట్రోల్స్ వచ్చాయి. భారత్ లీగ్ దశ నుంచే నిష్క్రమించడంతో.. ఇప్పుడు ఆమె కెప్టెన్సీకే ప్రమాదం పొంచి ఉందనే వార్తలు వస్తున్నాయి. ఈ రూమర్లపై బీసీసీఐ వర్గాలు స్పందించాయి. 'టీ20 ప్రపంచకప్ 2024లో భారత్ ప్రదర్శన అస్సలు బాలేదు. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీపై మాజీల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్త కెప్టెన్‌ను నియమించాలా? లేదా హర్మన్‌ను కొనసాగించాలా? అనేది ఇప్పుడే చెప్పలేం. జట్టుకు కొత్త నాయకత్వం అవసరమైతే.. అందుకు తగ్గట్టు నిర్ణయం తీసుకొనేందుకు బీసీసీఐ వెనకడుగు వేయదు. జట్టుకు కావాల్సింది అందించేందుకు బోర్డు సిద్ధంగా ఉంటుంది. హర్మన్ ఇప్పటికీ జట్టులో కీలక సభ్యురాలు. జట్టులో మార్పులు చేయాల్సిన సమయం ఆసన్నమైందని బీసీసీఐ భావిస్తోంది. కోచ్, సెలక్షన్ కమిటీతో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటాం' అని బీసీసీఐ వర్గాలు ఓ జాతీయ వీ ు డి యా కు తెలిపాయి. త్వరలోనే ప్రధాన కోచ్ అమోల్ ముజుందార్, సెలక్షన్ కమిటీతో బీసీసీఐ మేనేజ్‌మెంట్ సమావేశం కానుందట. హర్మన్‌ను సారథిగా కొనసాగించాలా? వద్దా? అనేది అప్పుడే తేలనుంది. ఒకవేళ ఆమెను తప్పిస్తే.. కెప్టెన్సీ రేసులో ఇద్దరు ముందు వరుసలో ఉన్నారు. వైస్ కెప్టెన్ స్మృతీ మంధానతో పాటు బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ రేసులో ఉన్నారు. మంధాన కంటే రోడ్రిగ్స్‌కు పగ్గాలు అప్పగించడం మంచిదని మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ అంటున్నారు.



# వరల్డ్ రికార్డ్‌పై కన్నేసిన రోహిత్ శర్మ

సొంతగడ్డపై బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సన్నదమైంది. న్యూజిలాండ్‌తో బుధవారం(అక్టోబర్) నుంచి ప్రారంభం కానున్న మూడు టెస్ట్‌ల సిరీస్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. బెంగళూరు వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. వర్షం కారణంగా ఈ మ్యాచ్‌కు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షంతో ఇంకా మ్యాచ్ ప్రారంభం కాలేదు. మరోవైపు ఈ సిరీస్ గెలిచి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకోవడంతో పాటు సొంతగడ్డపై తమ జైత్రయాత్రను కొనసాగించాలని టీమిండియా భావిస్తోంది. సొంతగడ్డపై భారత్ ఇప్పటి వరకు వరుసగా 17 టెస్ట్ సిరీస్‌లు గెలిచింది. 18వ సిరీస్ విజయంపై కన్నేసింది. ఇక ఈ సిరీస్ ప్రారంభానికి ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను ఓ అరుదైన ఘనత ఊరిస్తోంది. ఈ మూడు టెస్ట్‌ల సిరీస్‌లో రోహిత్.. 258 పరుగులు చేస్తే.. డబ్ల్యూటీసీ 2023-25 సైకిల్‌లో 1000 పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా హిట్ మ్యాన్ నిలుస్తాడు. ప్రస్తుతం రోహిత్ శర్మ 742 పరుగులతో ఉన్నాడు. డబ్ల్యూటీసీలో రెండు సార్లు 1000కిపైగా పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా కూడా రికార్డ్ అందుకుంటాడు. డబ్ల్యూటీసీ 2019-2021 ఎడిషన్‌లో రోహిత్ శర్మ 1094 పరుగులు చేశాడు. ప్రస్తుతం టెస్ట్‌ల్లో 87 సిక్స్‌లతో కొనసాగుతున్న రోహిత్ శర్మ.. న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో మరో 13 సిక్స్‌లు బాదితే.. 100 సిక్స్‌లు కొట్టిన ఆటగాడిగా నిలుస్తాడు. ఓవరాల్‌గా ఈ ఘనతను అందుకున్న నాలుగో ప్లేయర్‌గా చరిత్రకెక్కుతాడు. బెన్ స్టోక్స్, బ్రెండన్ మెక్‌కల్లమ్, ఆడమ్ గిల్‌క్రిస్ట్ టెస్ట్‌ల్లో 100 ప్లస్ సిక్స్‌లు బాదారు. మరో ఐదు సిక్స్‌లు బాదితే భారత్ తరఫున టెస్ట్‌ల్లో అత్యధిక సిక్స్‌లు బాదిన బ్యాటర్‌గా నిలుస్తాడు. తద్వారా వీరేంద్ర సెహ్వాగ్ రికార్డ్‌ను బద్దలు కొడుతాడు. సెహ్వాగ్ 91 సిక్స్‌లతో టెస్ట్ ఫార్మాట్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన భారత బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో రోహిత్ శర్మ కెప్టెన్‌గా 12 విజయాలు అందించాడు.



GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండె విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# హీరోగా ఎంట్రీకి రెడీ అవుతున్న స్టార్ డైరెక్టర్ కొడుకు!

తెలుగు సినీ పరిశ్రమ అనే కాదు దాదాపు అన్ని సినీ పరిశ్రమలలో వారసులు ఎంట్రీ ఇవ్వడం అనేది సర్వసాధారణం. హీరోల వారసులతోపాటు హీరోయిన్ల వారసులు అలాగే దర్శకులు, నిర్మాతల వారసులు కూడా నటులుగా ఇతర టెక్నీషియన్లుగా ఎంట్రీ ఇచ్చి తమ సత్తా చాటుకునే ప్రయత్నం చేసి సక్సెస్ అయిన వాళ్ళు ఉన్నారు. ఇంకా తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేసే వాళ్ళు కూడా ఉన్నారు. ఇప్పుడు మరో దర్శకుడు కుమారుడు హీరోగా మారేందుకు రంగం సిద్ధమైంది. ఆ దర్శకుడు మరెవరో కాదు ఎన్నో యూత్ ఫుల్ సినిమాలు డైరెక్ట్ చేసి ప్రస్తుతానికి సరైన హిట్టు కోసం ఎదురు చూస్తున్న దర్శకుడు తేజ. దర్శకుడు తేజ తన కొడుకు అమితోవ్ తేజను హీరోగా పరిచయం చేయడానికి రెడీ అవుతున్నారు. ప్రస్తుతానికి ఈ సినిమాకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. నవంబర్ లేదా డిసెంబర్ నుండి షూట్ కి వెళ్లొచ్చు అనేది ఇండస్ట్రీ వర్గాల సమాచారం. దర్శకుడు తేజ గతంలో ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేశారు. చివరిగా నేనే రాజు నేనే మంత్రి అనే సినిమాతో హిట్ అందుకున్న ఆయన దగ్గుబాటి సురేష్ బాబు కుమారుడు దగ్గుబాటి అభిరామ్ హీరోగా అహింస అనే సినిమా చేశాడు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద మాత్రమే కాదు విమర్శకుల దగ్గర కూడా దారుణమైన విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే తేజ కుమారుడి సినిమాకి తేజనే దర్శకత్వం వహించబోతున్నారు అని తెలుస్తోంది. అయితే నిర్మాత ఎవరు? అనే విషయం మీద ప్రస్తుతానికి క్లారిటీ లేదు. తేజ స్వయంగా సినిమా నిర్మిస్తారా? లేక బయట నిర్మాత ఎవరైనా సినిమా అని నిర్మిస్తారా? అనే విషయం మీద క్లారిటీ రావాల్సి ఉంది.





# హిందీలో హిట్.. మిగతా చోట్ల లైట్

టాలీవుడ్ నుంచి కల్కి తర్వాత అత్యధిక అంచనాలతో విడుదలైన పాన్ ఇండియా సినిమా.. దేవర. సెప్టెంబరు 27న ఈ చిత్రం ప్రేక్షకులను పలకరించింది. టాక్ కొంచెం అటు ఇటుగా ఉన్నా.. ఈ చిత్రం ఓపెనింగ్ వీకెండ్లో భారీ వసూళ్లే సాధించింది. ఆ తర్వాత కొంచెం డల్ అయినట్లు కనిపించినా.. దసరా సెలవులను ఉపయోగించుకుని నిలకగా కలెక్షన్లు రాబట్టింది. ఇంకా కూడా ఈ సినిమా రన్ కొనసాగుతోంది. కాకపోతే ప్రస్తుతం వసూళ్లు నామమాత్రంగా ఉన్నాయి. ఐతే పేరుకు పాన్ ఇండియా సినిమా కానీ దేవర మేజర్ వసూళ్లను తెలుగు వెర్షన్ నుంచే రాబట్టింది. 80 శాతం పైగా వసూళ్లు తెలుగు నుంచి వచ్చాయి. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు యుఎస్‌లో, కర్ణాటకలో తెలుగు వెర్షన్ అదరగొట్టింది. కానీ సౌత్‌లో మిగతా చోట్ల దేవర పెద్దగా ప్రభావం చూపలేదు. తమిళ జనాలు దేవరను అంతగా పట్టించుకోలేదు. అక్కడ వసూళ్లు నామమాత్రం. మలయాళంలోనూ పరిస్థితి అంతంతమాత్రమే. దేవర తెలుగులో కాకుండా ప్రభావం చూపింది హిందీలో మాత్రమే. అక్కడ ఈ సినిమా హిట్ రేంజిని అందుకుంది. పెద్దగా బజ్ లేకుండా రిలీజైన దేవర హిందీ వెర్షన్‌కు మాస్ నుంచి మంచి రెస్పాన్సే వచ్చింది. తొలి వీకెండ్లో రూ.25 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది దేవర. ఆ ఊపు చూస్తే వంద కోట్ల మార్కును కూడా అందుకుంటుందా అనే చర్చ నడిచింది. కానీ దేవర ప్రస్తుతానికి హిందీలో రూ.65 కోట్లే కలెక్ట్ చేయగలిగింది. కానీ ఇది కూడా చిన్న నంబరేమీ కాదు. విడుదలకు ముందు దేవరకు నార్త్ ఇండియాలో బజ్ కనిపించలేదు. అడ్వాన్స్ బుకింగ్స్ నామమాత్రంగా కనిపించాయి. కానీ తొలి రోజు నుంచి సినిమా బాక్సాఫీస్ దగ్గర బలంగానే నిలబడింది. యావరేజ్ కంటెంట్ ఉన్న సినిమాతో ఈ వసూళ్లు సాధించడం విశేషమే. తెలుగులో దేవర చాలా చోట్ల బయ్యర్లకు లాభాలు అందించింది. కొన్ని ఏరియాల్లో జస్ట్ బ్రేక్ ఈవెన్ అయింది. ఓవరాల్‌గా దేవరకు సంతృప్తికర ఫలితం వచ్చినట్లే.




# వెంకీ మామ తప్పుకుంటే లెక్కలు మారిపోతాయ్

2025 సంక్రాంతి సినిమాల విడుదల ప్రహసనం ఏ సస్పెన్స్ థ్రిల్లర్ కు తీసిపోని రీతిలో జరుగుతోంది. ముందు వస్తామని చెప్పిన విశ్వంభర ఏకంగా అయిదు నెలలు వాయిదా వేసుకునే పనిలో ఉంది. క్రిస్మస్ రిలీజని ప్రచారమైన గేమ్ ఛేంజర్ ఇప్పుడు దాని స్థానంలో రావడం మెగా ఫ్యాన్స్ కి కొంత సంతోషాన్ని కొంత బాధని మిగిల్చింది. బాలయ్య 109 టైటిల్ నిర్ణయం జరగ్గానే డేట్ ని లాక్ చేస్తారు. జనవరి 12 ఆల్రెడీ ప్రచారంలోకి వచ్చింది కానీ అఫీషియల్ స్టాంప్ లేదు. తండేల్ ని పండక్కు తేవాలా వద్దానే మీమాంసలో అల్లు అరవింద్, బన్నీ వాస్ ఉన్నారు. ఇది మిస్ అయితే రిపబ్లిక్ డే టార్గెటవుతుంది. ఇక అసలు విషయానికి వస్తే పక్కా ప్లానింగ్ తో వేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న వెంకటేష్ దర్శకుడు అనిల్ రావిపూడిల సినిమాని సంక్రాంతి రేసు నుంచి తప్పించాలనే ఆలోచనలో నిర్మాత దిల్ రాజు ఉన్నారట. ఇది ఖరారుగా చెప్పకపోయినా లీకు రూపంలో బయటికి రావడంతో వెంకీ ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ బ్యానర్ నుంచే గేమ్ ఛేంజర్ లాంటి ప్యాన్ ఇండియా మూవీ వస్తున్నప్పుడు కేవలం రెండు మూడు రోజుల గ్యాప్ లో వెంకటేష్ సినిమా తేవడం ఎంతవరకు సబబనే కోణంలో రాజుగారు నిర్ణయం మార్చుకోవచ్చని అంటున్నారు. దీనికి అనుకున్న టైటిల్ కూడా సంక్రాంతికి వస్తున్నాం. సో ఇప్పటికిప్పుడు ఎవరు వస్తారు ఎవరు తప్పుకుంటారనేది ఖచ్చితంగా చెప్పలేం. ఇంకా సందీప్ కిషన్ మజాకాతో పాటు బెల్లకొండ సాయిశ్రీనివాస్ నారా రోహిత్ %-% మంచు మనోజ్ చేస్తున్న గరుడన్ రీమేక్ కూడా సంక్రాంతికేననే ప్రచారం ఊపందుకుంది. అజిత్ గుడ్ బ్యాడ్ అగ్లీ డేట్ గురించి తమిళ వర్గాల్లో పొంగలనే చెబుతున్నారు. మరి వెంకటేష్ తప్పుకునేందుకు ఒప్పుకుంటారానే ప్రశ్న ఉత్పన్నం కాదు. నిర్మాత నిర్ణయానికి గౌరవమిచ్చే వెంకీ ఒకవేళ దిల్ రాజు నిజంగా అడిగితే మీ ఇష్టమనే అంటారు తప్ప మొండిపట్టు పట్టరు. చివరికి ఈ రిలీజుల ప్లానింగ్ లో ఎలాంటి ట్విస్ట్ ఉండబోతోందో.




# ప్రియదర్శితో సమంత మూవీ..

స్టార్ బ్యూటీ సమంత గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. మయోసైటిస్ కారణంగా కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉంటున్న ఆమె ప్రస్తుతం మళ్లీ రీఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతుంది. ప్రస్తుతం సెలెక్టివ్ గా సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లు చేసుకుంటూ వెళ్తోంది. తాజాగా ఆమె నటిస్తున్న "సిటాడెల్: హనీ బన్నీ" వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది. ఇదిలా ఉండగా, ఆమె సెలెక్టివ్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతుంది. ఆమె చివరి చిత్రం విజయ్ దేవరకొండతో తీసిన ఖుషి సినిమా. ఇది బాక్సాపీసు వద్ద యావరేజ్ గా నిలిచింది. తన సొంత ప్రొడక్షన్ హౌస్ ట్రలాల మూవీంగ్ పిక్చర్స్ బ్యానర్‌పై తనే లీడ్ క్యారెక్టర్ లో 'మా ఇంటి బంగారం' అనే సినిమాను ప్రకటించింది. తాజాగా మరో సినిమాను నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ఆమె హీరోయిన్‌గా నటించబోతుందట. అయితే, ఈ సినిమాలో ఆమె టాలెంటెడ్ యాక్టర్ ప్రియదర్శితో రొమాన్స్ చేసేందుకు సిద్ధమవుతున్నట్లుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ప్రియదర్శితో సమంత జోడీ కట్టనుందన్న వార్త ప్రస్తుతం అభిమానుల్లో క్యూరియాసిటీని క్రియేట్ చేస్తుంది. ఇక సమంత పలు చిన్న సినిమాలను తన సొంత బ్యానర్‌పై నిర్మించేందుకు సిద్ధమవుతోంది. మరి ప్రియదర్శి-సమంత కాంబినేషన్‌లో నిజంగానే సినిమా వస్తుందా లేదా అనేది అధికారిక ప్రకటన వచ్చే వరకు చూడాల్సిందే.



సూపర్ స్టార్ రజినీకాంత్‌ను ఆయన అభిమానులు ఎంతగా అభిమానిస్తారో, ఆరాధిస్తారో తెలిసిందే. ఐతే ఎంత ఎదిగినా ఒదిగి ఉండడమే కాక..వివాదాలకు దూరంగా ఉంటూ.. సున్నితంగా మాట్లాడే రజినీని ఇతర హీరోల అభిమానులు కూడా ఎంతో గౌరవిస్తుంటారు. ఆయన్ని నో నెగెటివిటీ స్టార్‌గా చెప్పొచ్చు. కానీ సోషల్ మీడియా పుణ్యమా అని అలాంటి హీరో మీద కూడా అదే పనిగా నెగెటివ్ ట్రెండ్ చేసే పరిస్థితులు వచ్చేశాయి. సూపర్ స్టార్ తాజాగా వేట్టయన్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. జై భీమ్ లాంటి గొప్ప సినిమా తీసిన టీజీ జ్ఞానవేల్ రూపొందించిన చిత్రమిది. జై భీమ్ తరహాలోనే మరోసారి సామాజిక అంశాలతో కథను అల్లుకున్నాడు జ్ఞానవేల్. రజినీ కూడా తన ఇమేజ్‌ను పక్కన పెట్టి విభిన్నమైన ప్రయత్నం చేశాడు. ఐతే సినిమాకు యావరేజ్ టాక్ వచ్చింది. కానీ ఇది తీసి పడేయదగ్గ మూవీ అయితే కాదు. ఐతే సినిమా నచ్చకపోతే బాలేదు అని చెప్పాలి కానీ.. అదే పనిగా సోషల్ మీడియాలో దాన్ని ట్రోల్ చేయడం, నెగెటివ్ ట్రెండ్ చేయడమే విడ్డూరం. వేట్టయన్ సినిమా చూసి తాము మానసిక ప్రశాంతత కోల్పోయామని.. టికెట్ డబ్బులు వెనక్కి ఇవ్వాలని ఒక రోజంతా నెగెటివ్ ట్రెండ్ చేశారు. అనే హ్యాష్ ట్యాగ్ నిన్న ఇండియా లెవెల్లో ట్రెండ్ అయింది. ఈ హ్యాష్ ట్యాగ్ మీద దారుణమైన పోస్టులు పెట్టారు. రజినీని కించపరిచే ప్రయత్నం చేశారు. ఇది ప్రస్తుతం తమిళంలో నంబర్ వన్ హీరో అనదగ్గ విజయ్ అభిమానుల పనే అని భావిస్తున్నారు. కొన్నేళ్లుగా తమిళంలో విజయ్ హవా నడుస్తోంది. బాక్సాఫీస్ లెక్కల్లో రజినీని విజయ్ అధిగమించేశాడు. కానీ రజినీ అభిమానులు ఈ విషయాన్ని అంగీకరించరు. వారితో విజయ్ అభిమానులకు గొడవ జరుగుతూ ఉంటుంది. ఈ క్రమంలోనే విజయ్ ఫ్యాన్స్ రజినీ సినిమా మీద నెగెటివ్ హ్యాష్ ట్యాగ్ పెట్టి రజినీని ట్రోల్ చేస్తూ ఉన్నారు. ఐతే రజినీ లాంటి హీరో మీద కూడా ఇంత నెగెటివిటీ చూపించడం చూస్తే.. సోషల్ మీడియా దుష్పరిణామాలు ఎలాంటివో అర్థమవుతుంది.

# రజినీ మీదా నెగెటివ్ ట్రెండా?

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written